

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 30 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19




7 లో

## ములుగు జిల్లాలో పెద్దపులి కలకలం

మూడోసారి సంచారం

హనితలపెట్టొద్దన్న ఫారెస్ట్ అధికారులు







# తీరనున్న ఆధార్ కష్టాలు

ఇక రేగొండ మండల కేంద్రంలోనే సేవలు

నూతన సంవత్సరం నుంచి అందుబాటులోకి రానున్న కేంద్రం

సుమారు 70 వేల మంది జనాభాకు ఉపశమనం





## మేడారం వచ్చే భక్తులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి

జనవరి 5 వరకు విద్యుత్ పనులు పూర్తి చేయాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి. ఐఏఎస్



2 లో



7 లో

## ఉప్పుగల్లు గ్రామంలో విషాదం

పూరి జగన్నాథ్ యాత్రకు వెళ్లి తిరిగి వస్తూ కారు ప్రమాదంలో ముగ్గురు స్నేహితులు మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువతులు మృతి

మహబూబాబాద్ జిల్లా లో విషాదం



5 లో

### ఆలయ నిర్మాణ పనులు

## సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి డిసెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు మిగతా 2లో..



# ఆలయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి



మొదటి పేజీ తరువాయి..

సోమవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని మూడు షిఫ్ట్ లలో పనులు చేయాలని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందని , ఆలయం ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని,గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని,ప్రధాన ద్వారం వద్ద సహజసిద్ధంగా ఉండే విధంగా కంక వనంతో సుందరీకరణ పనులు చేయాలని , క్యూ లైన్స్ షెడ్ నిర్మాణాలు , సివిల్ వర్క్స్ నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి , పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ఈవో వీరస్వామి,తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత గుత్తేదారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడ్డ వ్యక్తి రిమాండ్

### విలేఖరి ముసుగులో బెదిరింపులకు పాల్పడిన రిపోర్టర్

### ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్



తొర్రూర్ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు తొర్రూర్ ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ముసుగులో బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా ఏ1,గా ఉన్న సిగ్నేచర్ స్టూడియో యాంకర్ జాటోత్ ఉపేందర్ ఏ 3 గా ఉన్న పోల్ రాజు ను ఇదివరకే రిమాండ్ చేయగా పరారీలో ఉన్న తొర్రూరు మండలం వెంకటపురం గ్రామానికి చెందిన, రిపోర్టర్ శీలం సుమంత్ ఏ2,అనే వ్యక్తిని మధ్యాహ్నం అదుపులో కి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజ రుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగిం దని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ , విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసిన పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కేసులో పూర్తి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# తీరనున్న ఆధార్ కష్టాలు

రేగొండ, నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): మండల ప్రజలకు చిరకాలంగా ఇబ్బందిగా మారిన 'ఆధార్' సమస్యలు ఇక ముగింపు పలకనున్నాయి. ఆధార్ నమోదు, అప్డేషన్ సేవల కోసం బయట ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితికి ఇక తెరపడనుంది. నూతన సంవత్సరం నుంచి రేగొండ మండల కేంద్రంలోనే ఆధార్ సేవలు ప్రారంభం కానుండటంతో ఉమ్మడి రేగొండ మండలంలోని 39 గ్రామాలకు చెందిన సుమారు 70 వేల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం కలగనుంది. ప్రస్తుతం చిన్న బయోమెట్రిక్ తప్పిదం సరిచేయాలన్నా భూపాలపల్లి, పరకాల పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. గంటల కొద్దీ క్యూలు, ప్రయాణ వ్యయం, ఒక రోజు మొత్తం వృథా కావడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఇకపై ఈ ఇబ్బందులన్నీ గతం కానున్నాయి. ఈ సమస్యలకు చెక్ పెడుతూ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని రైతు వేదిక ముందు ఉన్న భవనంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు చొరవతో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన వసతులు కల్పించారు.

### ఆధార్ ఎన్రోల్మెంట్ కిట్ మంజూరు

రాష్ట్రవ్యాప్త ఆధార్ విస్తరణలో భాగంగా రేగొండ మండలానికి ఆధార్ ఎన్రోల్మెంట్ కిట్ మంజూరైంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 551 కేంద్రాల ద్వారా ఆధార్ సేవలు అందుతుండగా, ప్రభుత్వం వీటిని 768 కేంద్రాలకు విస్తరించింది. ఈ క్రమంలో రేగొండ కూడా ఆ జాబితాలో చేరింది. మీ సేవ అధికారుల ఆధ్వర్యంలో ఆధార్ కిట్ ఏర్పాటు పనులు కూడా పూర్తయ్యాయి.

### ఒక్కచోటే అన్ని ఆధార్ సేవలు

రేగొండలో ప్రారంభం కానున్న ఈ ఆధార్ కేంద్రంలో కొత్త ఆధార్ నమోదు,




చిరునామా మార్పు, బయోమెట్రిక్ అప్డేట్, మొబైల్ నెంబర్ అప్డేట్, డూప్లికేట్ ఆధార్ ప్రింట్ వంటి అన్ని ముఖ్య సేవలు అందుబాటులో ఉండనున్నాయి.

### మండల అభివృద్ధికి కీలకం

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, రేషన్, గ్యాస్ సబ్సిడీలు, స్కాలర్షిప్లు, బ్యాంకింగ్ సేవలన్నింటికీ ఆధార్ అనుసంధానం అత్యంత కీలకంగా మారింది. ఈ సేవలు స్థానికంగానే లభించడం వల్ల రేగొండ మండల ప్రజలకు పెద్ద ప్రయోజనం కలగనుంది. కొత్త సంవత్సరం నుంచి మండలంలోనే ఆధార్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుండటంతో ఉమ్మడి రేగొండ ప్రజలు ఎదుర్కొంటున్న ఆధార్ ఇబ్బందులు ఇక పూర్తిగా తీరనున్నాయి.

# ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తాం

## ఎస్పీ డా. శబరిష్ వెల్లడి

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లాలో నేరాల కేసులు స్వల్పంగా పెరిగాయి.. రోడ్డు ప్రమాదాలు, మహిళపై వేధింపులు ఆస్తుల కోసం జరిగిన హత్యలు, ప్రధానంగా సైబర్ నేరాలు కూడా గత యేడు కంటే ఈ సారి తగ్గినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్ వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా పోలీస్ వార్షిక నివేదిక వెల్లడించారు. జిల్లాలో కేసులు పెరిగాయి.మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం 18 మండలాలు, 19 పోలీస్ స్టేషన్లు, 6 సర్కిళ్లు మరియు 2 సబ్ డివిజన్లు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం, జిల్లా జనాభా 7,70,170. జిల్లాలో 482 గ్రామ పంచాయతీలు మరియు 5 మున్సిపాలిటీలు ఉన్నాయి. శాంతిని కాపాడటం, ప్రజా భద్రత మరియు పౌరులలో నమ్మకాన్ని పెంపొందించడం మహబూబాబాద్ జిల్లా పోలీసుల ప్రధాన ప్రాధాన్యత తిసుకుందన్నారు. మొత్తం నేరాల పరిస్థితి (2024-2025 పోలిక) గత ఏడాదితో పోలిస్తే 2025లో నేరాల నమోదులో 31 కేసులు స్వల్పంగా పెరిగాయి. ఈ పెరుగుదల ప్రధానంగా పోలీసుల చురుకైన పనితీరు, ప్రజలలో పెరిగిన నమ్మకం మరియు సైబర్ నేరాలు, గ్యాంఖి (మత్తు పదార్థాలు) వంటి రంగాలలో పకడ్బందీ చర్యల వల్ల జరిగింది. ప్రధాన నేరాల గణాంకాలు: సాధారణ గాయాలు 517 నుండి 559కి పెరిగాయి, తీవ్రమైన గాయాలు 55 నుండి 31కి తగ్గాయి అత్యాచార కేసులు: 43 నుండి 56కి పెరిగాయి ₹ కిడ్నాప్/అపహరణ: 42 నుండి 55కి పెరిగాయి అల్లర్లు : 50 నుండి 32కి తగ్గాయి హత్యలు: 16 నుండి 22కి పెరిగాయి నేరపూరిత నరహత్య: 7 కేసులు నమోదయ్యాయి దొంగతనాలు: 159 నుండి 151కి స్వల్పంగా తగ్గాయి దోపిడీలు అదుపులో ఉన్నాయి. ముఖ్యంగా, తీవ్రమైన నేరాలకు పాల్పడిన నిందితులందరినీ వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్కు పంపడం ద్వారా త్వరితగతిన దర్యాప్తు మరియు కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఆస్తి నేరాలను అరికట్టడానికి నివారణకు నివాస మరియు వాణిజ్య ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించడం,పాత నేరస్థులపై నిఘా ఉంచడం, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి






పెట్రోలింగ్ను ముమ్మరం చేయడం.,పండుగల సమయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించరన్నారు. 31 కొత్త హిస్టరీ షీట్లు తెరవబడ్డాయన్నారు. (13 రౌడీ, 18 సస్పెక్ట్) 5. రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అమలు వాహనాల రాకపోకలు పెరగడంతో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాము. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సరిదిద్దడం. మలుపుల వద్ద అడ్డంకులుగా ఉన్న పొదలను తొలగించడం. ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం. స్కూళ్లు, కళాశాలలు మరియు బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు.6. మహిళలు, పిల్లలు మరియు ఎస్సి/ఎస్టి లపై నేరాలు ₹ మహిళలపై నేరాలు: వరకట్న వేధింపులు మరియు వేధింపుల కేసులు పెరిగాయి. షీ టీమ్స్ 574 సందర్శనలు నిర్వహించి, 54 ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, 105 కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చామని,భరోసా కేంద్రం పోక్సో మరియు అత్యాచార బాధితులకు 95,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. చైల్ సేఫ్టీ: 'ఆపరేషన్ స్మైల్' ద్వారా 25 మంది, 'ఆపరేషన్ ముస్కాన్' ద్వారా 40 మంది పిల్లలను రక్షించామని, ఎస్సి /ఎస్టి కేసులో నివారణ చర్యల వల్ల గత ఏడాది 61 ఉన్న కేసులు 59కి తగ్గాయి.ఎన్ డి పి ఎస్యాక్ట్ అక్రమ రవాణాపై కఠిన చర్యల వల్ల కేసులు 26 నుండి 41కి పెరిగాయి. 2025లో సుమారు 1.35 కోట్ల విలువైన 252.425 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతర కేసులు: గేమింగ్ యాక్ట్ (31), మద్యం అక్రమ రవాణా (146), నాటు సారా (79), పీడీఎస్ బియ్యం (24), ఇసుక అక్రమ రవాణా (71) కేసులు నమోదయ్యాయన్నారు. శిక్షలు, సైబర్ నేరాలు మరియు అత్యవసర స్పందన శిక్షలు 2025లో 43 కేసుల్లో దోషులకు శిక్షలు పడ్డాయి. ఇందులో పోక్సో మరియు హత్య కేసుల్లో జీవిత ఖైదు శిక్షలు కూడా ఉన్నాయన్నారు. సైబర్ నేరాలు: 821 ఫిర్యాదులు అందగా,212 పరిష్కరించబడ్డాయన్నారు. బాధితులకు 60.26 లక్షల రూపాయలను తిరిగి కోర్టు ద్వారా ఇప్పించామన్నారు. పండుగలు, జాతరలు, ఎన్నికలు మరియు వీఐపీ పర్యటనలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. బాధితులకు అండగా ఉంటూ, సాంకేతికతను జోడించి ప్రజల భద్రత కోసం మహబూబాబాద్ జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తామన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి



**క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు**

**సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి**

**గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్**

**విద్యానిలయ పాఠశాలలో వార్షిక క్రీడలను ప్రారంభించిన సీఐ**

గీసుగొండ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకున్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డిపాలెంలోని విద్యానిలయ పాఠశాలలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే ఒక నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకోని వాటికి అనుగుణంగా చదవాలని సూచించారు.చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు వుంటుందన్నారు. సోషల్ మీడియా వినియోగిస్తూ సమయాన్ని వృధా చేసుకోవద్దని, మంచి చెడులను గ్రహించి,చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశలో గాడి తప్పితే జీవితం పాడవుతుందని,పెద్దలు, టీచర్లు చెప్పిన మాటలు,సలహాలు,సూచనలు పాటించాలన్నారు.అలాగే కెరీర్ గైడెన్స్పై అవగాహన ఏర్పరచుకుని ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు బాటలు వేసుకోవాలన్నారు.జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుని పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకునిరావాలని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలసి వాలి బాల్ ఆడి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ హరిత,కరస్పాండెంట్ కవిత,డైరెక్టర్ కోటిరెడ్డి,పిఈటి అశోక్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆరోగ్య లక్ష్మి సమావేశాలు నిర్వహించాలి



చిట్యాల, డిసెంబర్ 29 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలలో ఆరోగ్య లక్ష్యం కమిటీలను నియమించి ప్రతి నెల సమావేశాలు నిర్వహించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అన్నారు. సోమవారం మండలంలోని భావుసింగ్ పల్లి, చెంచుకాలనీ లో ఆరోగ్య లక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సర్పంచ్ ఎరవెల్లి రాజేశ్వర రావు, ఉప సర్పంచ్ చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద మాట్లాడుతూ ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులతో కొత్త కమిటీ ఏర్పాటు చేసి ప్రతి నెల ఐదవ తేదీ లోపు అంగన్ వాడీ కేంద్రాలలో సమావేశంలో నిర్వహించాలని అన్నారు. పిల్లలందరినీ ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్లకుండా అంగన్ వాడీ కేంద్రం, ప్రైమరీ పాఠశాలకు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు శాలువాలతో సన్మానించారు. అనంతరం. ఇద్దరికి అక్షరాభ్యాసము, ఇద్దరు పిల్లలకు అన్న ప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ కళ్యాణి, అంగన్ వాడీ టీచర్స్ రజిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో

## ములుగుకు 8పథకాలు

### అభినందించిన డీవైఎస్వో సర్ధార్ సింగ్

ములుగు, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ములుగు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 28, 29తేదీల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల్లో జరిగిన 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ట్రాక్, రోడ్ సైక్లింగ్ పోటీల్లో ములుగు జిల్లా ఖేలో ఇండియా సెంటర్ క్రీడాకారులు 8పథకాలు సాధించినట్లు కోచ్ శ్రీరాం తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎస్వో సర్ధార్సింగ్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించడంతోపాటు జాతీయ స్థాయికి ఎంపికవడం సంతోషకరమని, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు. కాగా, రాష్ట్రస్థాయి ట్రాక్ సైక్లింగ్ 14ఏళ్ల బాలికల విభాగంలో జి హర్షవర్ధిని, 19ఏళ్ల విభాగంలో ఎం.వర్షిణి, 14ఏళ్ల బాలుర విభాగంలో ఎ.విష్ణు మూడో స్థానంలో నిలిచారు. రోడ్ సైక్లింగ్ కాంపిటేషన్ లో 14ఏళ్ల బాలుర విభాగంల ఎ.విష్ణు మూడోస్థానం, బాలికల విభాగంలో దూడబోయిన అక్షర రెండో స్థానంలో, 17ఏళ్ల బాలికల విభాగంలో ఎం.లహరి మూడో స్థానం, మాస్ స్టార్ట్ విభాగంలో ఎ.ఐషు మూడోస్థానం, 19ఏళ్ల బాలికల విభాగంలో ఎం.వర్షిణి రెండో స్థానంలో నిలిచారు. వీరంతా జనవరి 13 నుంచి 17వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచిలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని కోచ్ వెల్లడించారు.



## కొర్ర వాల్యా నాయక్ జ్ఞాపకార్థంగా దుప్పట్ల పంపిణి

మహా ముత్తారం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధి లోని హనుమాన్ నగర్ (నాయకపోడు కాలని) నిరుపేద ఆదివాసి కుటుంబాలకు ఆంజనేయపల్లికి గ్రామానికి చెందిన కీర్తిశేసులు కొర్ర వాల్యనాయక్ జ్ఞాకార్థం ఈ రోజు దుప్పట్లు పంపిణీ చేసారు.బోర్లగూడెం సర్పంచ్ అజ్మీరా దరం సింగ్, పెగడపల్లి సర్పంచ్ కొర్ర వినోద చేతుల మీదుగా రగ్గులు పంపిణీ చేశారు. కొర్ర వాల్య నాయక్ జ్ఞాపకార్ధంగా కొడుకులు కొర్ర సమ్మయ్యనాయక్, కొర్ర గోవింద్ నాయక్, కొర్ర రామ్ చందు,నాయక్ కొర్ర ఠాకూర్ నాయక్ మరియు మనవలు కొర్ర ఆనంద్ నాయక్ గారు దుప్పట్లు అందజేశారు . దుపట్ల పంపినితో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కొర్ర జగపతి,బి ఆర్ స్ నాయకులు బోడ బాలాజీ బోర్లగూడెం బిఆర్ స్ గ్రామ శాఖ అధ్యక్షులు జాగారి మల్లేష్, యూత్ అధ్యక్షులు పంతకాని రాజు, వార్డు సభ్యులు కోట రాజు, తండా పెద్ద జాటోత్ పర్తి నాయక్ మోడం రాజబాబు, పెగడపల్లి బోర్లగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దినకర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మహా ముత్తారం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రానికి చెందిన భైరవేణి లక్ష్మయ్య, ఇటీవల అనారోగ్యంతో, మృతి చెందగ, వారి దినకర్మ లో పాల్గొని వారి కుటుంబ, సభ్యులను పరామర్శించి,25 కిలోల బియ్యం, బస్తా,అందజేసిన, మహా ముత్తారం, గ్రామ సర్పంచ్, కొండగొర్ల బాపు, ఈ కార్యక్రమంలో, నాయకులు మార్క బాపు, జాడి బాపు, యూత్ నాయకులు, రజాకార్, సుమన్, రాజయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ను సన్మానించిన ఎస్సీ సెల్ అధ్యక్షులు



కాటారం, డిసెంబర్ 29 , మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బట్టు కర్ణాకర్ ను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ ఎస్సీ సెల్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు డిసిసి పదవి దక్కడం అభినందనీయమని తెలిపారు. దళితులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని , దీనికి నిదర్శనం బట్టు కర్ణాకర్ ను డిసిసి పదవి కేటాయించడమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ ,గంగారం గ్రామ శాఖ అధ్యక్షులు నీలాల రాజు, వార్డ్ మెంబర్ మంతెన వసంత్, సీనియర్ నాయకులు లీలాల సమ్మయ్య, నీలాల బాబు, అనేష్ ,పప్పుల రవి లు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు

## కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు ప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావులతో కలిసి కలెక్టరేట్ లో 59మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అందులో భూ సమస్యలు 12, గృహ నిర్మాణ శాఖ 8, పెన్షన్ 9, ఉపాధి కల్పన 5, ఇతర శాఖలకు సంబంధించినవి 25 దరఖాస్తులు వచ్చాయి. వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న దరఖాసుల వివరాలను ఎందుకు పెండింగ్ లో ఉన్నాయో తెలపాలని సూచించారు. ఏ శాఖలో కూడా ఎక్కువ కాలం దరఖాస్తులు పెండింగ్ లో ఉండకూడదన్నారు. దరఖాస్తు దారులతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మేడారం వచ్చే భక్తులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి



తాడ్వాయి డిసెంబర్ 29మేజర్ న్యూస్ : మేడారం జాతరకు వచ్చే భక్తులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ సరఫరా పనులను జనవరి 5 వరకు పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడారంలో జరుగుతన్న విద్యుత్ పనులను పర్యవేక్షించారు. ముందుగా జాతర కొరకు కొత్తగా నిర్మిస్తున్న33/11 కెవి నార్లాపూర్ సబ్ స్టేషన్ ను సందర్శించి జనవరి 10 వరకు ఛార్జ్ చేయాలని ఆధికారులకు సూచించారు.ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా కొరకు మేడారం టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన 4 పోల్ ల స్ట్రక్చర్ పనులను పరిశీలించారు.కాలానుగుణంగా నిర్దేశించుకున్న పనులన్ని పూర్తి చేయాలని మేడారం పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసే వెంగళాపూర్,చింతల్ క్రాస్ రోడ్ , నార్లాపూర్ స్థలాలను పరిశీలించి తగు సూచనలు చేసారు.అలాగే స్తూపం జంక్షన్, హరిత జంక్షన్, ఆర్టీసీ జంక్షన్,కన్నెపల్లి రోడ్, కన్నెపల్లి దేవాలయం పరిసర ప్రాంతాలు క్షుణంగా పరిశీలన చేశారు.ఎక్కడ అంతరాయం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి.పస్రా సెక్షన్ ఆఫీస్ లో కొత్తగా నిర్మిస్తున్న కంట్రోల్ రూం,డ్యూటీ రూమ్ నిర్మాణం పనులను నేరుగా పర్యవేక్షించారు.అలాగే గట్టమ్మ ఆలయం వద్ద కొత్తగా నిర్మిస్తున్న 33/ 11 కెవి సబ్ స్టేషన్ కూడా జాతర వరకు అందుబాటులోకి తీసుకురావాలని జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ముందుగానే అన్ని పనులు పూర్తి చేయాలని, జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ కె రాజు చౌహాన్,ములుగు ఎస్ఈ ఆనందం,డి ఈ ములుగు పి. నాగేశ్వర రావు,డి .ఈ సదానందం,అనిల్ కుమార్,ఈ ఈ సివిల్ వెంకట్ రామ్,ఏడీఈ లు : రాజేష్,వేణుగోపాల్,సందీప్ పాటిల్ లైన్మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజంలో వీకెండ్ డెస్టినేషన్ కాంపిటేషన్

## బ్రోచర్ ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర



ములుగు ప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ పర్యాటక శాఖ 100ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ గా చేసేందుకు గాను ఔత్సాహికుల నుంచి టూరిజం వెబ్సైట్ లో వీడియోలు అప్లోడ్ చేసే కాంపిటేషన్ నిర్వహిస్తోందని కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. సోమవారం అందుకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నుంచి మూడు, నాలుగు గంటల్లో ములుగు జిల్లాకు చేరుకోవచ్చని, ఉమ్మడి వరంగల్ లోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, పాండవుల గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్లుగా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించిందని తెలిపారు. 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నారని, తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. మొదటి, రెండో, మూడో విజేతలకు వరుసగా రూ.50వేలు, రూ.30వేలు, రూ.20వేలు బహుమతిగా అందజేస్తారని తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి యం.శివాజీ, డీపిఆర్ఓ రఫిక్ , టూరిజం ఇన్ఫర్మేషన్ అధికారి కుసుమ సూర్య కిరణ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు, సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలకు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (86) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు.డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన తోట బిందు తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ కు చెందిన ఏం. రాజేష్, జిల్లాలో ఎస్సారెస్పీ కెనాల్, కాలువల ప్రక్కన ప్రభుత్వ భూములు కబ్జా గురి అవుతున్నాయని అట్టి భూములను సంరక్షించాలని దరఖాస్తు చేశారు,నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ సురేష్ తన తండ్రి పేరు మీద



గల ఒక ఎకరం భూమిని అక్రమంగా టి.రవి కుమార్ అను వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకొని వారి తండ్రి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లుని అట్టి స్థలంలో అక్రమంగా నిర్మించుకున్నందున అట్టి నిర్మాణాన్ని నిలుపాలని కోరారు. కేసముద్రం మండలం రంగాపురం గ్రామపంచాయతీ సింగిలాల్ తండాకు చెందిన దారావత్ బాల్ సింగ్ తనకున్న 9 ఎకరాలలో మొక్క జొన్న పంట వేసియున్నానని అందుకు సరిపడా యూరియా ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు గుండ్రాతి మడుగు గ్రామ రెవెన్యు పరిధిలోని సర్వే నెంబర్లలో తనకున్న ఎకరం 25 గుంటలకు సర్వే కోసం రెవెన్యు అధికారికి పలు పర్యాయాలు దరఖాస్తు పెట్టుకున్న పట్టిచ్చుకోవట్లేదని అట్టి భూమిని సర్వే చేపించి ఇవ్వగలరని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, దేశి రామ్ నాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఎల్డిఎం యాదగిరి, వెల్ఫేర్ అధికారిని సబిత, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రు గూడెం లో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగల బీభత్సం

## 5 తులాల బంగారం 20 తులాల వెండి చోరీ

గూడూరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్( సూర్య): అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఇంటిని దొంగలు తాళం పగలకొట్టి 5 తులాల బంగారం 20 తులాల వెండిని దొంగలించిన సంఘటన గూడూరు మండలంలో చోటుచేసుకుంది మండలంలోని చంద్రు గూడెం గ్రామానికి చెందిన ఎండి పర్వీన్ భర్త హబీబ్ భాషా (45) వెలుగు ఆఫీస్ లో సిసిగా పనిచేస్తున్నారు ఆదివారం రోజున తమ బంధువుల పెళ్లి హనుమకొండలో జరగగా ఆ పెళ్ళికి వెళ్లి సోమవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి చూడగా వారి ఇంటికి ఉండవలసిన తాళం కింద పడి ఉండి కోయబడి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న మూడు బీరువాలు డ్రెస్సింగ్ టేబుల్ లో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండడాన్ని చూసిన బాధితు రాలు తన ఇంట్లో దొంగలు పడ్డారని నిర్ధారించుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై బి గిరిధర్ రెడ్డి సీఐ సూర్య ప్రకాష్ తో ఘటనా స్థలానికి చేరుకొని విచారణ



చేపట్టారు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పర్వీన్ ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించిన గుర్తుతెలియని దొంగలు ఇదే అదునుగా భావించి తాళం పగలగొట్టి ఇంట్లో డ్రెస్సింగ్ టేబుల్ లో ఉన్న 5 తులాల బంగారం 20 తులాల వెండి ని దొంగిలించినట్లు బాధితురాలు పర్వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వివిధ పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దొంగల ఆచూకీ కోసం పంపామని ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

# టీబీ రహిత జిల్లా లక్ష్యంగా
# అందరూ పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### అల్ట్రా పోర్టబుల్ ఎక్స్రే యంత్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్: టిబి రహిత జిల్లా లక్ష్యంగా అందరూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో అల్ట్రా పోర్టబుల్ ఎక్స్రే యంత్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానిత టిబి కేసుల స్క్రీనింగ్ చేసేందుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ నుంచి జిల్లాకు అల్ట్రా పోర్టబుల్ ఎక్స్రే మెషీన్ మంజూరు చేశారని తెలిపారు. ఈ ఎక్స్రే మెషీన్ ప్రధాన ఉద్దేశ్యం జిల్లాలో గ్రామ స్థాయిలోనే అనుమానిత టిబి గ్రస్తులకు ఎక్స్రే పరీక్షలు నిర్వహించడం ద్వారా టిబి వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వ్యక్తులు, షుగర్ వ్యాధి గ్రస్తులు, మద్యం పొగతాగే వారు, గత ఐదు సంవత్సరాల్లో టిబి బారిన పడి నయమైన వారు, ప్రస్తుతం టిబి చికిత్స



పొందుతున్న రోగుల కుటుంబ సభ్యులు, ఎత్తుకు సరిపడ బరువు లేని వారు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని లక్ష్యంగా పెట్టుకుని స్క్రీనింగ్ చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా రెండు వారాలకు మించి దగ్గు, తెమడలో రక్తం పడటం, అలసట, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు, శరీర భాగాల్లో గుల్లలు లేదా వాపు, ఛాతిలో నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు టిబి అనుమానితులుగా భావించి ఇక గ్రామ స్థాయిలోనే ఎక్స్రే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. ఉమాదేవి, డా. దేవేందర్, డా. రాజేష్, డీపీవో చిరంజీవి, టిబి సూపర్వైజర్ శ్రీకాంత్, ఇన్చార్జ్ డీపీసీ గణేష్, రేడియోగ్రాఫర్ సుధాకర్ పాల్గొన్నారు.



# యాసంగి అవసరాలకు సరిపడా
# అందుబాటులో యూరియా నిల్వలు

### రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలో ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటన లో భరోసా కల్పించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలలో యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్ లో జిల్లాలో 17000 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరం ఉండగా, 972 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఇందులో అక్టోబర్ 01వ తేదీ నుండి ఇప్పటివరకు 9945 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. మరో 2381 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. యురియాతో పాటు కాంప్లెక్స్ ఎరువు 3213 మెట్రిక్ టన్నులు, డీ.ఏ.పీ 864 మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పీ 404 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎరువుల పంపిణీ కేంద్రాలలో ప్రతీ చోట కౌంటర్లను నెలకొల్పి రైతులు వచ్చిన వెంటనే వారికి ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగానే జిల్లా అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు తెప్పిస్తున్నామని అన్నారు. కోరిన వెంటనే ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో యూరియా నిల్వలను జిల్లాకు కేటాయిస్తోందన్నారు. యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతోందని, పంపిణీలో లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారి అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని కలెక్టర్ రైతులను కోరారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, దారి మళ్ళించడం వంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యూరియా పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

### అమెరికాలో రోడ్డు ప్రమాదం..
# ఇద్దరు యువతులు మృతి
### మహబూబాబాద్ జిల్లా లో విషాదం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ఇద్దరు యువతులు ప్రాణాలు కోల్పోయారు. మృతులు మహబూబాబాద్ జిలాకు చెందిన మేఘన, భావనగా గుర్తించారు. మహబూబాబాద్ జిల్లా గార్ల గ్రామానికి చెందిన పులఖండం మేఘనా రాణి (25), ముల్కనూరు ప్రాంతానికి చెందిన కడియా భావన (24) ఉన్నత చదువుల నిమిత్తం మూడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లారు. కాలిఫోర్నియాలో ఎమ్మెస్ పూర్తి చేసుకొని ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉన్నారు. ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోవడం వారి కుటుంబాల్లో విషాధాన్ని నింపింది.ఫ్రెండ్స్ తో కలిసి టూర్ కు వెళ్లాలని మేఘన, భావన నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా మొత్తం 8 మంది స్నేహితులతో కలిసి రెండు కార్లలో షికారుకు బయలుదేరారు. టూర్ లో ఫ్రెండ్స్ తో కలిసి బాగా ఎంజాయ్ చేసిన ఇద్దరు యువతులకు తిరుగు ప్రయాణంలో ఊహించని షాక్ తగిలింది. ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో మృత్యుఒడిలోకి జారుకున్నారు. మేఘనా, భావన ప్రయాణిస్తున్న కారు.. అలబాబా హిల్స్ రోడ్డులో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పింది. మలుపు వద్ద ఉన్న లోయలోకి అమాంతం దూసుకెళ్లింది. దీంతో వారిద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు స్పష్టం చేశారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కుమార్తెల మృతి విషయం తెలిసి.. ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాధం నెలకొంది. చేతికి అందొచ్చిన కుమార్తెలు.. ఇలా రోడ్డు ప్రమాదంలో మరణించడంపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. మేఘనా తండ్రి నాగేశ్వరరావు.. గార్ల గ్రామంలో మీ సేవా సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. భావన.. మూల్కనూర్ ఉపసర్పంచ్ కోటీశ్వరరావు కుమార్తె. ప్రస్తుతం వారి గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని.. తమ కుమార్తెల మృతదేహాలను గ్రామానికి రప్పించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ,డిసెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు వివిధ శాఖలకు సంబంధించిన తమ సమస్యలను కలెక్టర్కు వివరించగా, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 151 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి, త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కొంత మంది వృద్ధ తల్లి దండ్రులు తమ పిల్లలు పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్కు విన్నవించుకోగా సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన వినతులను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తుల విషయంలో ఎందుకు పరిష్కరించలేకపోయామో దరఖాస్తుదారుడికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, నర్సంపేట , వరంగల్ ఆర్డీవోలు సుమ, ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన మత్స్య సహకార సంఘానికి నష్టపరిహారం చెల్లించాలి

తాడ్వాయి డిసెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య : మేడారం మత్స్య సహకార సంఘానికి నష్టపరిహారం చెల్లించాలని ఆసంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన సురేందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గిరిజన నిరుద్యోగులు యువత స్వయం ఉపాధి కొరకు గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నం. ఎం.ఎల్.జి14) సభ్యులు లక్ష చేప పిల్లలను కొనుగోలు చేసి గుండ్లమడుగు (కొంగలమడుగు) చెరువులో పెంచడం జరుగిందని తెలిపారు . అయితే సమ్మక్క సారలమ్మ మహా జాతర విస్తరణలో భాగంగా గుండ్లమడుగు చెరువు కరకట్టను అధికారులు తెంపారని,ఈసంఘమునకు, ఐబీ అధికారాలు , అటవీ శాఖ అధికారులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే చెరువు కరకట్టను తెంపడం వల్ల చేప పిల్లలు చెరువు నుంచి బయటకు వెళ్లి పోయాయని ఆవేదనను వ్యక్తం చేశారు.దీని వల్ల యువతకు ఉపాధికి నష్టం జరిగిందని ఆరోపించారు.ప్రస్తుతం ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు లేనందున మా మత్స్య సహకార సంఘానికి నష్ట పరిహారం కల్పించాలని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి చిత్రమిశ్రాకు విజ్ఞప్తి చేస్తూ చెరువు కరకట్ట నూతన నిర్మాణం చేయాలని వినతి పత్రం అందజేశారు.




ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రైతు కుటుంబానికి ఆర్డిఎస్ఎస్ చేయూత



కాటారం, డిసెంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం అంకుషాపూర్ గ్రామంలోఆత్మహత్య చేసుకొని మృతి చెందిన రైతు కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ, (ఆర్ డి ఎస్ ఎస్) వారు చేయూతనిచ్చారు.. బొల్లి బాపు అనే కౌలు రైతు గతంలో అప్పుల బాధతో ఉరివేసుకొని మృతి చెందారు. ఆ కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక ఇటీవల పరామర్శించి కుటుంబ పరిస్థితులను తెలుసుకుని రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగారూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ ద్వారా, 50 రూపాయల విలువల గలమేకలను అందించి, జీవనోపాధి కల్పించారు. ఈ సందర్భంగా రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్, కర్నాటకపు సమ్మయ్య, కో కన్వీనర్, చల్లగురుగుల సంజీవ్ మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడమే అని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు సరైన సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి,ముక్క ఐలయ్య , బయ్యారం గ్రామ సర్పంచ్ ఇనుగాల లింగయ్య, పుట్టపాక వీరాస్వామి. తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

టేకుమట్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన మాచర్ల మల్లికార్జున్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులందరూ కలిసి మృతుడు మాచర్ల మల్లికార్జున్ దశదినకర్మ సందర్భంగా కుటుంబానికి 320 50 రూపాయలు అందజేసి ఆర్థికంగా చేయూతన అందించారు. అనంతరం మృతుడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, మృతుడి కుటుంబానికి మనోధైర్యం కల్పించి, పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మల్లికార్జున్ కుటుంబానికి పదవ తరగతి స్నేహితులందరూ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాన వేణి రవీందర్, సరి కొమ్ముల ప్రభాకర్, చంద్రమౌళి, స్వామి, తిరుపతి, కుమార్, రాజు, నిమ్మల తిరుపతి, జే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ గుడి పునర్నిర్మాణం పనులు ప్రారంభం

### రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్ జాడి రాజశేఖర్, జాడి అనసూర్య ల సహకారంతో పునర్నిర్మాణం పనులు

మల్హార్, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మల్హార్ రావు మండలంలోని పాత రుద్రారం గ్రామంలో సోమవారం హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం పనులను రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్ ప్రారంభించారు. ఆలయ పునర్నిర్మాణం పనులు జాడి రాజశేఖర్, జాడి అనసూర్య సహకారంతో ప్రారంభించినట్లుగా సర్పంచ్ చంద్రగిరి సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రుద్రారం వార్డు సభ్యులు మోత్కూరి సంధ్యారాణి, మహేష్, గాదె గట్టయ్య, చంద్రగిరి అశోక్, సీనియర్ నాయకులు చిగురు సదయ్య, బోగె మల్లయ్య, నగరపు ప్రభాకర్, పూజారి శంకర్, పూజారి రమేష్, సెగ్గెం రాజబాపు, నగరపు శివాజీ, జాడి దేవేందర్, గ్రామ పెద్దలు ఆకుదారి స్వామి, కటుకు పోశయ్య, ప్రజలు పాల్గొన్నారు.



## బార్ కౌన్సిల్ మెంబర్ అభ్యర్థి గా అల్లం నాగరాజు నామినేషన్ దాఖలు



వరంగల్ లీగల్ డిసెంబర్ 29: మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికలలో భాగంగా బార్ కౌన్సిల్ మెంబర్ అభ్యర్థిగా వరంగల్ కు చెందిన సీనియర్ న్యాయవాది అల్లం నాగరాజు సోమవారం హైదరాబాదులోని బార్ కౌన్సిల్ కార్యాల యంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవా దుల సమస్యలపై, సంపూర్తి అవగాహన తో నిబద్ధత తో పని చేస్తానని, న్యాయవాద రక్షణ చట్టం, హెల్త్ పాలసీ, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, సీనియర్ న్యాయవాదులకు, పెన్షన్, బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అల్లం నాగరాజు తెలిపారు. న్యాయవాద కుటుంబ సభ్యునిగా అవకాశం కల్పించి, మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజారిటీ తో బార్ కౌన్సిల్ మెంబర్ గా గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమం లో వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, మాజీ బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, కెసి రాజు, పూజారి నగేష్, సందసాని ప్రసాద్, శామంతుల శ్రీనివాస్, షేర్ల అనిల్, గంద్రతి శ్రీధర్, బొమ్మ నాగరాజు, ఉప్పరి శంకర్ అర్షం రాంబాబు, అల్లం రాజేష్ వర్మ, మౌనిక, హిమబిందు, రాధికా, లావణ్య, రజని, సావిత్రి, రమ్య,లక్ష్మి, రేవతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చు వివరాలు తెలిపాలి

### ఎంపీడీవో అడ్డూరి బాబు

కాటారం, డిసెంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చు వివరాలను జనవరి 25 లోగా అందించాలని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు తెలిపారు. ఎన్నికల ఖర్చులు వివరాలు, బిల్లులు, ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్ పుస్తకంలో నమోదు చేసి ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించిన వారిని మూడు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటిస్తామని ఎంపీడీవో అడ్డూరి బాబు తెలిపారు.

## తహసిల్దార్ ను సన్మానించిన మీ సేవ నిర్వాహకులు



గీసుగొండ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన గీసుగొండ తహసీల్దార్ ఎండీ.రియాజుద్దీన్ ను గీసుగొండ మండల మీ సేవ నిర్వాహకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజకుమార్ ను వారు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానించిన వారిలో కోట ప్రమోద్,మేకల యాకుబ్, దేవులపెల్లి మహేందర్,జనార్దన్,చెర్ల రాజు,రఘు,నవ,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి



తొర్రూరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన జిగజర్ల కృష్ణ భార్య జిగజర్ల జమున చిత్రపటానికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు కిందపడటంతో చేయి విరిగిన ధర్మారపు సాయిలును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. రెండు కాళ్లు లేని సాయిలుకు నడవడానికి అవసరమైన చేతి కర్రలు కొనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉపసర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ కవిత దేవు నాయక్



నల్లబెల్లి, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మాన్సింగ్ తండా క్రాస్ రోడ్ నుండి మూడుచెక్కలపల్లి వరకు బిటి రోడ్ నిర్మాణ పనులను సోమవారం మూడుచెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెహ్రూజి, వార్డ్ మెంబర్లు శ్రీను నాయక్, ప్రేమ్ కుమార్, రవీందర్, లక్ష్మణ్, రమేష్ , నాయకులు సురేష్, శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహ చారి, బొజ్య నాయక్, సతీష్, బక్క వెంకన్న, మంజిలాల్, శేఖర్ ,మైనుద్దీన్, యకాంతం, కార్తీక్, బాల నాయక్ ,మైబు సింగ్ ,బాలరాజ్ కాంట్రాక్టర్లు రామకృష్ణారెడ్డి, రాము నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుగల్లు గ్రామంలో విషాదం

### పూరి జగన్నాథ్ యాత్రకు వెళ్లి తిరిగి వస్తూ కారు ప్రమాదంలో ముగ్గురు స్నేహితులు మృతి

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు





జఫర్ ఘడ్, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన చిల్లర బాలకృష్ణ, రొయ్యల అనిల్, మంద అజయ్, స్టేషన్ఘన్పూర్ చెందిన గట్టు రాకేష్, కొలిపాక క్రాంతి లు అయిదుగురు స్నేహితులు కలిసి పూరి జగన్నాథ్ యాత్ర అరకు విహారయాత్రకు ఈనెల 25 గురువారం బయలుదేరి వెళ్లి వస్తుండగా సోమవారం తెల్లవారుజామున ఖమ్మం జిల్లా తల్లాడ వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డాడు. తల్లాడ మండంలోని మిట్టపల్లి వద్ద కల్లూరు నుంచి తల్లాడ వైపు వెళ్తున్న కారు తల్లాడ నుంచి కల్లూరు వైపు వెళ్తున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దట్టమమైన మంచు కారణంగా దృశ్యమానత సరిగా లేకపోవడమే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న తల్లాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారులో ఇరుక్కుని మృతి చెందిన వారి మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన కారు డ్రైవర్ చిల్లర బాలకృష్ణ, రొయ్యల అనిల్లు ఉప్పుగల్ చెందిన వారు. తీవ్రంగా గాయపడిన రాకేష్, హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా. చికిత్స పొందుతూ మృతి చెందారు. . మరో స్నేహితుడు అజయ్, క్రాంతి ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్ట తెలిసింది.



# సెయింట్ పాల్స్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు

### అధిక ఫీజులు వసూలు చేస్తున్న సెయింట్ పాల్స్ యాజమాన్యం



తొర్రూర్ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): అధిక ఫీజులు వసూలు చేస్తున్న తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఉన్న సెయింట్ పాల్స్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు సోమవారం పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మండల కార్యదర్శి మహేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు హాజరై మాట్లాడుతూ స్థానిక పట్టణ కేంద్రంలో నీ పాల కేంద్రం వద్ద ఉన్న సెయింట్ పాల్స్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు.. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్ తూర్పు మండల కార్యదర్శి మహేష్, మండల సహాయ కార్యదర్శి సాయి, అభి, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో పెద్దపులి కలకలం

### మూడోసారి సంచారం

### హానితలపెట్టొద్దన్న ఫారెస్ట్ అధికారులు







ములుగు, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో మరో సారి పెద్దపులి సంచారం కలకలం రేపింది. భూపాలపల్లి జిల్లా అడవి నుంచి ఆదివారం అర్ధరాత్రి ములుగు మండలం జాకారం సమీపంలో జాతీయ రహ దారి దాటుతున్న పెద్దపులిని 108 అంబులెన్స్ డ్రైవర్ సాయిరెడ్డి గుర్తించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్ ఆధ్వర్యంలో బృందాలు పులి జాడ కోసం అన్వేషించాయి. నర్సరీలో వెళ్లిన పులి కంచె దాటే క్రమంలో ఫెన్సింగ్ పోల్ విరిగినట్లు అధికారులు గుర్తించారు. పెద్దపులి అడుగుజాడలు స్పష్టంగా కనిపించడంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. పందికుంట సమీపంలోని వైకుంఠ దామం సమీపంలో సైతం అడుగులు గుర్తించగా సమీ అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు భావిస్తున్నారు. ట్రాక్ చేసేందుకు గాను కెమెరాలు కూడా అమర్చినట్లు రేంజర్ శంకర్ వెల్లడించారు. ఎవరు కూడా పులికి హాని తలపెట్టొద్దని, వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు, పశుపోషకులు పంటపొలాల వద్దకు వెళ్లే సందర్భంలో జాగ్రత్త వహించాలన్నారు. పులి ములుగు, అబ్బాపూర్, జకారం, పందికుంట బీట్ల పరిధి లో సంచరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అదేవిధంగా, ములుగు జిల్లాలో సంచరిస్తున్న పెద్దపులికి ఎవరైనా హాని కలిగించే ప్రయత్నం చేస్తే వైల్ లైఫ్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ అధికారులు హెచ్చరించారు.

# పెండింగ్ ఉండొద్దు

## అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్య లను వేగవంతం గా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్అన్నారు సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన దరఖాస్తు లను అదనపు కలెక్టర్ లు స్వీకరించి వారి సమస్య లను తెలుసుకున్నారు అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్య లను పరిష్కరించడం లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.సమస్య లను పరిష్కరించే క్రమం





లో దరఖాస్తు దారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం గురుకులాల,వివిధ సొసైటీల రెసిడెన్షియల్ పాఠశాలలో బ్యాక్ లాగ్, కొత్త అడ్మిషన్ లకు సంబందించిన అర్హత పరీక్ష పోస్టర్ ని అదనపు కలెక్టర్ లు ఆవిష్కరించారు గ్రీవెన్స్ కార్యక్రమానికి 31 దరఖాస్తు లు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీ వో లు, డి ఆర్డీఓ, కలెక్టరెట్ ఏవో అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా జైలు తప్పదు

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున మహబూబాబాద్ జిల్లా పరిధిలో ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్నవారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే




అవకాశం ఉందని, ఇది చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకుఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆశతో తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అందజేస్తారని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని సత్వర పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే





చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలా దూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు వినిపిస్తున్నారని, వారి నమ్మకానికి తగ్గట్లుగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనేది కేవలం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే ముఖ్యమైన వేదికగా భావించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన 48 దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రజావాణికి మొత్తం 56 దరఖాస్తులు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

### రైతులకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్: జిల్లాలో యూరియా కొరత లేదని, సమృద్ధిగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యూరియా సరఫరా, విక్రయాలు తదితర అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు మండల ప్రత్యేక అధికారులు, టాస్క్ ఫోర్స్ టీములు, డివిజన్ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి యూరియా అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి స్టాక్ పాయింట్ వద్ద ప్రారంభ, ముగింపు నిల్వలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి విక్రయ కేంద్రం వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో సహకార శాఖ ద్వారా 10 కేంద్రాలున్నాయని, అదనంగా 22 విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ఏఆర్ఎస్కే ద్వారా 18, డీసీఎంఎస్ ద్వారా 27, హకా ద్వారా 12, రిటైలర్ల ద్వారా 327 కేంద్రాలలో యూరియా విక్రయాలు జరుగుతున్నాయని వివరించారు. జిల్లాలో 2967 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లాలో వరి, మొక్కజొన్న కలిపి మొత్తం 10 రకాల పంటలు 1,26,805 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సహాయం కావాలన్నా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307కంట్రోల్ రూము నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ శాఖ ఏడీఏ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కి 167 అర్జీలు



హనుమకొండ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 167 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలికోట ఓడేడు మానేరు వాగు వంతెన నిర్మాణం చేయడంలో పాలకులు విఫలం



### ప్రయాణికుల అవస్థలు పడుతున్న పట్టించుకోని పాలకు లు

### టేకుమట్ల తహసిల్దార్ కు వినతిపత్రం అందచేత

### సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్

### వీసీకే పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్

టేకుమట్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కలికోట, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య ఉన్న అంతర్ జిల్లా ల వంతెన నిర్మాణం దశాబ్ద కాలం గడుస్తున్నా పూర్తి చేయడంలో పాలకుల పూర్తిగా విఫలం అయ్యారని, మానేరు వాగు వంతెన నిర్మాణం ప్రజలకు కలగానే మిగిలిపోతుందని , వంతెన నిర్మాణా నికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని పాలకులను ప్రశ్నిస్తున్నామని ఈ సందర్బంగా వారు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్ధాంతరంగా నిలిచిపోయిన వంతెన ను పరిశీలించి మాట్లాడుతూ సుమారు 9 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం 47 కోట్ల అంచనాతో ప్రారంభించిన వంతెన పనులు నేటికీ పూర్తికాక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు ఎద్దేవా చేశారు. గత సంవత్సరం అట్టి టెండర్ రద్దు చేసి,మళ్ళీ నూతన టెండర్ సుమారు 60 కోట్ల రూపాయలతో చేసిన, టెండర్ దక్కించుకున్న సదరు సంస్థ ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టకపోవడం సరైంది కాదని, పాలకుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా హనుమకొండ పరకాల, గోదావరిఖని, పెద్దపల్లి మంచిర్యాల కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సుమారు 80



కిలోమీటర్లు ప్రయాణం చేసి గమ్యాన్ని చేరుకోవాల్సిన పరిస్థితి దాపూరించిందని, మానేరు వాగులో ద్విచక్ర వాహనదారులు నెట్టుకుంటూ, ప్రయాణికులు కాలి నడకన నడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం మట్టి రోడ్డు ఏర్పాటు చేసే వారు లేరు అని అన్నారు .ఇకనైనా మంత్రి శ్రీధర్ బాబు, శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, కాంట్రాక్టర్ లు స్పందించి వంతెన నిర్మాణం పూర్తి చేసే విధంగా, అదేవిదంగా తాత్కాలిక మట్టి రోడ్ ఏర్పాటు చేసి ప్రయాణికులు బాధలు తీర్చాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ సిపిఐ ఎంఎల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే

కాటారం, డిసెంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట అంగన్వాడి సెంటర్ లో సోమవారం ఈసీసీఈ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కోడిపెల్లి పద్మా రాము, ఉప సర్పంచ్ ముద్దం బాపు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు త్రివేణి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పిల్లలలో ఉత్సాహం నింపడానికి, తెలివితేటలు మెరుగుపడే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రతి నెల చివరి వారంలో ఈసీసీఈ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు పిల్లలకు ప్రోత్సాహకరంగా ఉండేందుకు అసైన్మెంట్ కార్డు ఇస్తున్నామని తెలిపారు. నూతనంగా అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు సాముఖ అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిపెల్లి పద్మ రాము, ఉపసర్పంచ్ ముద్దం బాపు యాదవ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు ఆంగోత్ రవీందర్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త సంధ్యారాణి, అంగన్వాడి ఉపాధ్యాయులు టి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మల్లన్న పట్నాలలో పాల్గొన్న కాటారం సర్పంచ్



కాటారం రూరల్, డిసెంబర్ 29, మేజర్ సూర్య: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పల్లెలో సోమవారం జరిగిన పుట్ట మల్లన్న బోనాలు, పట్నాలలో కాటారం సర్పంచ్ పంతకాని సడవళి, పాలకవర్గం సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించే బోనాలలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలి

### ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య

టేకుమట్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : జనవరి మూడవ తేదీన సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజక వర్గ అధ్యక్షులు అరకొండ రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం సమావేశానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విచ్చేసి మాట్లాడుతూ నాటి సమాజంలో నిరక్షరాసులుగా ఉన్న ప్రజలను దళితులను చైతన్య వంతులను చేయడం కొరకు అందరికీ విద్య నేర్పి వారి హక్కుల కొరకు అలుపెరుగని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న ఘనంగా నిర్వహించాలన్నారు. అట్టి కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు మేధావులు శ్రేయోభిలాషులు ఉద్యోగులు మిత్రులు అందరూ కుల మతాలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఏవైఎస్ అడహక్ కమిటీ కన్వీనర్ గా మారెపల్లి కొమురయ్య ఆడహక్ కమిటీ మండల కన్వీనర్..గా : మారపేల్లి కొమురయ్య కో కన్వీనర్లు గా మాడుగుల వీరయ్య, గాదం దామోదర్ బచ్చల రవి పారనంది రాములు పై అడహక్ కమిటీని అంబేద్కర్ యువజన సంఘం భూపాల్ పల్లి నియోజకవర్గ అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య విచ్చేసి పై కమిటీని నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో మండలాలలో జరుగుతున్న వివిధ సంఘటనలు



ఖండిస్తూ బాధితులకు న్యాయం చేయాలని కోరారు . భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను భావజాలాన్ని గ్రామాలలోకి తీసుకెళ్తూ ప్రజలను చైతన్య పంతులను చేయుటకు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం టేకుమట్ల టౌన్ అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ నాయకులు గడ్డం సదానందం అరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి




## ఐటిడిఏ పీవో చిత్ర మిశ్రా

ఏటూరునాగారం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా అధికారులకు సూచించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించి, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులను ఆదేశించారు. జనగాం జిల్లా నర్మెట్ట మండలం దొంగల చెలిమి తండా గ్రామ పంచాయతి నిర్మాణం నిధులు రద్దు చేయాలని,మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చిన్న ఐలాపూర్ గ్రామం సి.సి రోడ్లు మంజూరి చేయాలని,2026 జనవరిలో జరుగు అతి పెద్ద జాతర శ్రీ సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా 5 రోజులపాటు చైతన్య జాన పద కళా బృందానికి అవకాశం కల్పించాలని కళా అధ్యక్షులు వినతి పత్రం సమర్పించారు.ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) నర్సంపేట మండలంలో నివసిస్తున్న ఎస్టీ (కోయ) నిరుపేద కూలీల గృహ నిర్మాణానికి 20 ఎకరాల భూమి ఇప్పించాలని,మేడారం సమ్మక్క సారలమ్మ హుండీ కానుకలలో వాటాను విశాహిందు పరిషత్ కు కేటాయించాలని దరకాస్తు చేయగా,గిరిజన మత్స్య పారిశ్రామిక సంఘం మేడారం నుండి మేడారం శివారులోని గుండ్ల మడుగు,కొంగాల మడుగు మరమ్మత్తులు చేయాలని దరఖాస్తు చేశారు.మన్యసీమ పరిషత్ డోలు దెబ్బ మంగపేట మండలం నుండి ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామం వద్ద ఆదివాసి మైనింగ్ చెక్ పోస్టు మంజూరు చేసి, మైనింగ్ ద్వారా కోర్టు ఫీజులకు నగదు ఇప్పించాలని, గిరిజనేతరుల పట్టాలను రద్దు చేయాలని మన్యసీమ పరిషత్ డోలు దెబ్బ నాయకులు వినతి సమర్పించారు.అదేవిధంగా పలువురు గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని పిటిపి వినతులు సమర్పించారు.కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డిప్యూటి డైరెక్టర్ డి.జనార్దన్, ఏవో ఏం.రాజ్ కుమార్, ఎస్ఓ ఎం.సురేష్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ (ఐటీడీఏ) ఏ.అనిల్ కుమార్,డిప్యూటి డిఎంహెచ్ ఆర్.మహేందర్, పేసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్,జియాలజిస్ట్ ఆలం కిషోర్, ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

### రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్



గణపురం రూరల్, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: గాంధీనగర్ గ్రామ నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాంధీనగర్ గ్రామంలో గొర్రెలు మేకల మందలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గొర్రెలు మేకలకు ప్రతి సంవత్స రం మూడుసార్లు నట్టల నివారణ మందు త్రాగించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల వల్ల గొర్రెలు మేకలలో నట్టలను సమూలంగా నిర్మూలన జరుగుతుందని అదేవిధంగా జీవాల లో పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదం మమత-సుధాకర్, గొల్ల కురుమ పెద్దమనిషి పెంట చిరంజీవి, బొచ్చు అభిషేక్, బినివేన సమ్మయ్య, మాదం పోషాలు, బినవేన రాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్,జంగా నగేష్, ఇంజపల్లి ప్రవీణ్, కుర్రీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దు దాటిన పెద్ద పులి

**పులి మళ్లీ తిరిగి రావచ్చు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**డీఎఫ్ఓ నవీన్ రెడ్డి**

చిట్యాల, డిసెంబర్ 29 మేజర్ న్యూస్: మండలంలోని జడల్ పేట శివారు భీష్మనగర్ లో శనివారం రాత్రి ఆవుపై దాడి చేసిన పులి సంచారం చుట్టుపక్కల మండలాల సరిహద్దులో లేదని ప్రస్తుతం అది ములుగు జిల్లాలోకి ప్రవేశించిందని జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి తెలిపారు. ఆవు ను చంపిన తర్వాత పెద్ద పులి సమాచారం పులి పాద ముద్రల ఆధారంగా ఆదివారం రాత్రి నుంచి రేగొండ మండలం మడతపల్లి, కాకర్లపల్లి శివారులో గల తాళ్ళ వనంలో గుర్తించినట్లు డిఎఫ్ఓ చెప్పారు. పెద్ద పులి అక్కడ నుండి బాగిర్తిపేట గుండా ములుగు జిల్లాలో ప్రవేశించినట్లు చెప్పారు. ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు అక్కడ అధికారులు పులి పాదముద్రలను గుర్తించినట్లు డిఎఫ్ఓ పేర్కొన్నారు. ప్రజలు పెద్దపులి మళ్ళీ అదే దారిలో తిరిగి వచ్చే అవకాశం ఉన్నందున సూచనలను పాటించాలన్నారు. పంటపొలాలకు వెళ్ళే రైతులు ఒంటరిగ వెళ్లకూడదని, అటవీ ప్రాంతం నందు పశువులను తీసుకోవెళ్లకూడదని, ఉచ్చులు, కరెంట్ తీగలు, విషం లాంటి పదార్థాలు పెట్టకూడదన్నారు. చీకటి పడక ముందే ఇంట్లో కి చేరుకోవాలి, పశువులను ఇంటి ఆవరణలో కట్టేసికోవలెను. పులి ఎదురైనప్పుడు పరిగెత్తకూడదని, గుంపుగా అరుపులు చేయాలని సూచించారు. పెద్దపులి సమాచారం ఏదైన తెలిసినట్లైతే అటవీ శాఖకి గాని పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని కోరా రు. పూర్తి సమాచారం కోసం చెల్పూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ 9618943050, వెలిశాల సెక్షన్ ఆఫీసర్ 830 9602145, బీట్ ఆఫీసర్ జడల్ పేట 9948748753 నెంబర్లకు సంప్రదించాలని జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సేవాలాల్ సేన



మల్హర్, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అడువాలపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి సుమన్ ఇటీవల మృతి చెందగ సేవాలాల్ సేన యూత్ అధ్యక్షులు అజ్మీర నవీన్ నాయక్ సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. సుమన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాజు, అజ్మీర నరేష్, గంట అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో చనిపోయిన ఆవుకు నష్టపరిహారం

**బాధిత రైతుకు అందజేసిన ఫారెస్ట్ అధికారి**



చిట్యాల, డిసెంబర్ 29 మేజర్ న్యూస్: మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన బొట్ల రాజపోశాలు కు తక్షణ సహాయం కింద రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం చెల్పూర్ ఫారెస్ట్ అధికారి చంద్రమౌళి అందజేశారు. శనివారం రాత్రి మండలంలోని జడల్ పేట్ శివారులో తన వ్యవసాయ చేను వద్ద కట్టేసిన ఆవు పై పులి దాడి చేసి చంపిన విషయం తెలిసిందే. పెద్దపులి దాడిలో ఎద్దును కోల్పోయిన రైతు బొట్ల రాజపోషాలు కు భూపాలపల్లి అటవీ శాఖ నష్టపరిహారం కింద పది వేల రూపాయలు అందించారు. మిగిలిన డబ్బులు తెలంగాణ ప్రభుత్వ జీవో ప్రకారము రైతు కు అందజేస్తామని ఎఫ్ఆర్ఓ చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రత్నజ్యోతి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పై కాంగ్రెస్ దృష్ప్రచారం మానుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్**



మహదేవపూర్ డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి హామీపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాన్ని మానుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ అన్నారు జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మాత్రమే మారిందని పథకంలో ఎలాంటి మార్పు లేదని ఉపాధి హామీ పథకం పై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాలు చేయడం తగదని ఆయన అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు వేతనం 100 నుంచి 150 రూపాయలు మాత్రమే ఇచ్చేదని, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాన్ని రెట్టింపు చేసి 300 రూపాయలకు పెంచిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పై పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# అవార్డులు బాధ్యతలను పెంచుతాయి: డా. ఆర్య




హన్మకొండ, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: అవార్డులు చేసిన సేవలకు గుర్తింపుతో పాటు భవిష్యత్ లో బాధ్యతలను పెంచుతాయని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డా చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆదివారం రాత్రి హన్మకొండ లయన్స్ భవన్ లో జరిగిన 2024–25 సంవత్సరపు అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2024–25 సంవత్సరపు జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా ఆర్య మాట్లాడుతూ లయన్స్ సంస్థలో మనం చేసే సేవలకు వెల కట్టలేని సంతృప్తి లభిస్తుందని,




**ఉత్తమ క్లబ్ లుగా హనుమకొండ, తొర్రూర్ టీచర్స్ సీనియర్ లయన్ నారాయణ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా కు జీవన సాఫల్య పురస్కారం**



అవార్డులు మనకు ప్రోత్సాహకాలు మాత్రమేనని అన్నారు. గత సంవత్సరం చేసిన సేవలకు గుర్తింపు గా అవార్డులు పొందిన లయన్ నాయకులను గవర్నర్ అభినందించారు. సభాధ్యక్షుడు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి లయన్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం తనకు సహకరించి పని చేసి జిల్లా పురోభివృద్ధికి తోడ్పడిన లయన్ నాయకులను గుర్తిస్తూ మాట్లాడారు. అర్హులైన నాయకులకు, క్లబ్ లకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించారు. జిల్లా లో బెస్ట్ క్లబ్ బ్యానర్ అవార్డులు లయన్స్ క్లబ్ హన్మకొండ, లయన్స్ క్లబ్ తొర్రూరు టీచర్స్ కు లభించగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మెడల్ అవార్డులు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ సయ్యద్ హబీబ్, మిషన్ 1.5 జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ లయన్ కన్న పరశురాములు కు, ఇంటర్నేషనల్ లీడర్షిప్ అవార్డులు రీజియన్ చైర్మన్ జెన్నపురెడ్డి రాజిరెడ్డి, జి.ఎం.టి. కోఆర్డినేటర్ లయన్ పెద్ది వెంకట నారాయణ లకు లభించాయి. జిల్లాలో వివిధ విభాగాలలో పనిచేసిన పలువురు నాయకులకు వ్యక్తిగత అవార్డులు లభించాయి. అవార్డు గ్రహీతలను ఆహ్వానిస్తూ అప్పటి జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ సయ్యద్ హబీబ్ పరిచయం చేయగా అతిథులచే అవార్డులు ప్రదానం చేశారు. 1963 లో




సంస్థలో చేరిన నాటి వరకు కొనసాగుతున్న వరంగల్ క్లబ్ చార్టర్ సభ్యుడు జిల్లాలోనే సీనియర్ లయన్ ప్రొద్దుటూరి నారాయణ రెడ్డిని 1985 లో సంస్థలో చేరిన నాటి నుండి అంచలంచెలుగా పురోగమిస్తు 2022–23లో జిల్లా గవర్నర్ గా పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు చక్కని మార్గదర్శనం చేసి అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసలందుకున్న లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ అధ్యక్షుడు లయన్ కన్న పరశురాములును జీవన సాఫల్య పురస్కారం' అవార్డుల తో ఘనంగా సన్మానించారు. నారాయణ రెడ్డి రాలేకపోయినందున జ్ఞాపికను బంధువుల ద్వారా పంపారు. జిల్లాలో చురుకైన నాయకునిగా పని చేస్తూ ప్రతి సంవత్సరం జిల్లా గవర్నర్ లకు సహకరిస్తున్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు ప్రతిభా పాటవాలను అభినందిస్తు సభికులంతా లేచి నిలువబడి కరతాళధ్వనులమధ్య లయన్ వేణుమాధవరావు అభినందన పత్రం చదవగా వేదిక పై ఆసీనులైన పెద్దలంతా అభినందిస్తూ సన్మానించారు. తనకు జరిగిన సన్మానానికి ముగ్ధుడైన కన్న పరశురాములు ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ శిరస్సు వంచి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ పుట్ట హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. కే. సుధాకర్ రెడ్డి, డా. కె. రాజేందర్ రెడ్డి, టి. లక్ష్మీ నరసింహా రావు, కొత్తపల్లి జాన్ బన్నీతో పాటు గాట్ లీడర్స్, రీజియన్ చైర్మన్ లు, జోన్ చైర్మన్ లు, క్యాబినెట్ సభ్యులు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. మాస్టర్ ఆఫ్ సర్మనీ గా పెండం వేణుమాధవ్, నరేందర్ వ్యవహరించగా, అదనపు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ కటంగురు రాంగోపాల్ రెడ్డి వందన సమర్పణతో వేడుక ఆహ్లాదభరితంగా ముగిసింది.

## చిన్న పెండ్యాల సర్పంచ్ ను సన్మానించిన హెచ్ఎం శాగ శ్రీనివాస్



స్టేషన్ ఘన్ పూర్,(చిల్పూర్) డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య) : జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో గ్రామ వాస్తవ్యులు, మల్కాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాగ శ్రీనివాస్ సోమవారం నూతన సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మను, ప్రముఖ కాంట్రాక్టర్ ఇల్లందుల సుదర్శన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా గ్రామ 7 వ వార్డు సభ్యుడైన ఇల్లందుల అరుణ్ ను శాలువాతో సన్మానించారు. అలాగే పారిశుద్ధ్యకార్మికులను శాలువాలతో సన్మానించి వారికి నూతన దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.చిన్నపెండ్యాల గ్రామానికిచెందిన శాగ శ్రీనివాస్ మల్కాపురం ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గా పనిచేస్తు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి నూతన దుస్తులు పంపిణీచేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్న ఆయన అభినందనీయుడని గ్రామ సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ,ఇల్లందుల సుదర్శన్ అన్నారు.



### ఉపాధి హామీ పథకం పనులను

## సద్వినియోగం చేసుకోవాలి

**దుబ్యా ల సర్పంచ్ సంగి అంజలి**



టేకుమట్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దుబ్యా ల సర్పంచ్ సంగి అంజలి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం దుబ్యా ల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను సర్పంచ్ సంగి అంజలి లాంచనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో వ్యవసాయ పనులన్నీ పూర్తి అయ్యాయని, ప్రజలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా నిర్వహిస్తున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని, జాబు కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని సర్పంచ్ సంగీ అంజలి క్షేత్రస్థాయి సహాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ బిక్కినేని కిషన్ రావు, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, వార్డు మెంబర్లు నిమ్మల బుచ్చమ్మ, గుండెబోయిన కవిత, మోరే స్వరూప, బండారి వినోద, గసిగంటి సంధ్య, చెన్నూరి సునీల్ పటేల్, సంగి సంపత్, బిక్కినేని సంపత్ రావు, ఉపాధి పని కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి భవనం నిర్మించాలి

చిట్యాల, డిసెంబర్ 29 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అన్ని వసతులతో కూడిన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని సోమవారం ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ మాట్లాడుతూ పోటీ పరీక్షల కోసం నిరుద్యోగులు చదువుకునే విధంగా గ్రంథాలయంలో అన్ని రకాల పరీక్షల స్టడీ మెటీరియల్ తో పాటు వసతులు సమకూర్చే విధంగా నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని ఆయన కోరారు. జిల్లాలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో గ్రంథాలయం గ్రామ పంచాయతీలో చిన్న రూములో నిర్వహించడం వల్ల పాఠకులకు ఇబ్బంది కరంగా ఉందని గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అంతవరకు వేరే నూతన భవనంలో ప్రస్తుత శాఖ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అధునాతనమైన గ్రంథాలయాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయడానికి స్థానిక ఎమ్మెల్యే అధికారులు కృషి చేయాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ, సాయి పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రాధిక దంపతులు



గణపురం రూరల్, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ను సోమవారం మం డల పరిషత్ కార్యాలయంలో గణపురం మేజర్ గ్రామపం చాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తానని అన్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం

### జిల్లా లో 5 మున్సిపాలిటీలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ లల్లో స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు అధికారిక జాబితా వెల్లడించింది. మహబూబా బాద్ మున్సిపాలిటీలో 36వార్డులకు గాను జనాభా 68889 కాగా ఎస్సి 9709, ఎస్టి 14220గా ఉంది. మరిపెడలో 15 వార్డులు, జనాభా 17685, ఎస్సీ 3062, ఎస్టీ 7635, డోర్నకల్ మున్సిపల్ 15 వార్డులు,14425జనాభా ఎస్సి 2866 ,ఎస్టి 3536,తొర్రూర్ 16వార్డులకు గాను జనాభా 19,100, ఎస్టి 2093, ఎస్సి 3985, కేసముద్రం18548 జనాభా కు గాను 16 వార్డులు ఎస్టి 3754,ఎస్సి 2418 గా నమోదు అయ్యాయి. జనవరి 1న ముసాయిదా ఓటరు జాబితా లు ప్రదర్శించి, అభ్యంతరాలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. జనవరి 10 వరకు తుది ఓటరు జాబితా ను విడుదల చేయనున్నారు.



## రాజన్నపేట సర్పంచుగా పోడెం నర్సింగారావు



కన్నాయిగూడెం, డిసెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య ): సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని రాజన్న పేట గ్రామపంచాయతీ సర్పంచ్ పోడెం నర్సింగారావు అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం రాజన్నపేట (కన్నాయిగూడెం ) గ్రామపంచాయతీ సర్పంచుగా పోడెం నర్సింగారావు సోమవారం రోజున ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా నిజాయితీతో కూడిన పాలన అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం ఇంచార్జి ఎంపీడీఓ సాజిదా బేగం, పంచాయతీ కార్యదర్శి దామోదర్, రాజన్నపేట, కన్నాయిగూడెం, గంగూడెం, వెంకట్రాజ్ పల్లె గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జీవాలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి

### గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి



జఫర్ ఘడ్, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: జీవాలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని తమ్మడపల్లి జి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీవాలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంలో భాగంగా నట్టల మందు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణి కార్యక్రమాన్ని ప్రాంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవాలను వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. అలాగే వ్యాధులు రాకముందే గుర్తించి చికిత్స చేయాలన్నారు, అదే విధంగా గొర్రెల మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన సమయంలో జీవాలకు మందులు అందించాలని పశు వైద్య సిబ్బందిని కోరడం జరిగింది, అదే విధంగా జిల్లా పశు వైద్య అధికారితో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని జఫర్గడ్ మండలానికి, తమ్మడపల్లి జి గ్రామానికి సరైన సమయంలో మందులు ఇచ్చేలా, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు చూస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర గంగరాజు, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మఅశోక్ గార్లు ,వార్డు సభ్యులు ఎండి అంకుస్, దిడ్డి ఉషరాజ్ కుమార్, కూరపాటి విజయ్, గాదె మౌనికఅంబేద్కర్, మందపూరీ వాణినవీన్, మునిగే ఎల్లస్వామి, నక్క అజయ్, సౌన్నాయిల నాగరాజు, గుండెబోయిన స్రవంతిసతీష్ గార్లు, పశు వైద్య సిబ్బందిని నరేష్, గోపాల మిత్ర చిలువేరు నగేష్ గార్లు,గొర్రెల మేకల పెంపకం దారులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ములుగు లయన్స్ క్లబ్‌కు గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డు

### బెస్ట్ సెక్రటరీగా లయన్ చుంచు రమేష్కు ఘన సన్మానం



ములుగు, డిసెంబర్ 29,మేజర్ న్యూస్ సూర్య : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ ఆధ్వర్యంలో శాయంపేట లయన్స్ భవనంలో నిర్వహించిన అవార్డు నైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024-25 సంవత్సర కాలంలో ములుగు లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి క్లబ్కు గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డు ప్రదానం చేశారు. అదే విధంగా బెస్ట్ సెక్రటరీ అవార్డు లయన్ చుంచు రమేష్, బెస్ట్ కోశాధికారిగా సానికొమ్ము రవీందర్ రెడ్డి లు అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి (2024-25), ప్రస్తుత గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, ఎఫ్వీడీజీ, ఎస్వీడీజీ, పీడీజీ సహా పలువురు జిల్లా లయన్స్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్లు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ అవసరార్థులకు నిరంతరం సహాయం చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు (2024-25) లయన్ మెరుగు రమేష్, సెక్రటరీ లయన్ చుంచు రమేష్, జిల్లా చైర్ పర్సన్ కొండి సాంబశివ లతోపాటు తదితరులు అవార్డులు స్వీకరించారు.

సూర్య

# ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసుల సేవాభావం

## - నిత్యవసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేసిన పోలీసులు



కొత్తగూడ డిసెంబర్ 29 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని గుండం గుడితండ, లక్ష్మీపురం గ్రామాల ప్రజలకు డీఎస్పీ తిరుపతి రావు, సీఐ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ స్వఛరేద సంస్థ సహకారంతో నిత్యవసర వస్తువులు, మరియు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చలికాలంలో పేదలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. ఈ సందరరేగా కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా ప్రజల సంక్షేమానికి కూడా అంకితమై పనిచేస్తుందని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పోలీసులు ప్రజలకు శిక్షించే శక్తి మాత్రమే కాదు రక్షించే చేతులని, ఆదుకునే మనసులని మరోసారి నిరూపించామని కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్ తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, సమాజానికి భద్రతతో పాటు భరోసా కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. రాబిన్ హుడ్ స్వఛరేద సంస్థ సభ్యుల సహకారంతో గ్రామాల్లోని పేద కుటుంబాలను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పోలీసుల సేవాభావానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రాబిన్ హుడ్ స్వఛరేద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- వివిధ విభాగాలకు చెందిన 106 ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్



వరంగల్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య, టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి ((గ్రీవెన్స్)కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కారం లో పురోగతి కనిపించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్ ,టిఓ రామకృష్ణ పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి విద్యే పునాది

## - చెరువు ముందు తండ సర్పంచ్ ముందడుగు



కొత్తగూడ డిసెంబర్ 29(మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలం చెరువు ముందు తండ గ్రామ సర్పంచ్ ఈసం సరిత శోభన్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. దోరవారివేంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సర్పంచ్ స్వయంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల భవిష్యత్ భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్నామని, విద్యతోనే గ్రామం అభివ ృద్ధి చెందుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని మరింత బలపరుస్తాయని గ్రామస్థులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణా,, ఉపాధ్యాయులు కృష్ణా, అంగన్వాడి టీచర్ భారతి విద్యార్థులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు.

# కుందారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించిన టీఆర్పీ నాయకులు

## - జిల్లా కార్యదర్శి చీర్ర వీరస్వామి



లింగాలఘణపురం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక సంస్థల్లో విజయం సాధించిన కుందారం గ్రామ సర్పంచ్ కుక్కట్ల రాజు, ఉప సర్పంచ్ పాలమకుల రవి, పాలకవర్గాన్ని టీఆర్పీ నాయకులు శాలువాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం చిర్ర వీరస్వామి మట్లాడుతూ : కుందారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాలఘణపురం మండల పార్టీ అధ్యక్షులు శాద నరేశ్, సురిగిళ్ళ భాస్కర్, మర్పల్లి సతీష్, పాశం సందీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యాడ రామస్వామికి ఆరూరి రమేష్ పరామర్శ



పర్వతగిరి ( డిసెంబర్ 29) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన కొయ్యాడ రాజు (ఆడిటర్ ) తండ్రి గారైన కొయ్యాడ రామస్వామి శ్రీ చక్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడుతూ పేషంట్ యొక్క బాగోగుల గూర్చి తెలుసుకున్నారు.

# అసైన్డ్ భూములపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి



ఆత్మకూరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో అసైన్డ్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ తీర్మానం చేసి బిల్లు ప్రవేశపెట్టాలని ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి( ఏబీఎస్ )వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, కంటెస్టెడ్ ఎంపీపీ పెరుమాండ్ల చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల బస్వారెడ్డి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పోగుల యాదగిరి, ఏబిఎస్ బందెల ఎల్లమ్మ, కుక్క ముడి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పాటుపడతా

### - నీర్మాల సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్ కుమార్



దేవరుప్పుల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన పల్లెర్ల సంధ్యారాణి నవీన్ కుమార్ ను నీర్మాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా తనకు అవకాశం ఇచ్చిన గ్రామస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధితోపాటు పాఠశాల అభివ ృద్ధికి పాటుపడతానని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివగారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా మా పాఠశాలకు రావడం మాకు చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామం అన్ని విధాల అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ తో పాటు అంగన్వాడి టీచర్లు నల్ల నిర్మల రాజోజు లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు నల్ల నరసింహులు మేడ రమ నక్క స్రవంతి పూజ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ హరీష్ ముదిరాజ్‌కు ఘన సన్మానం





జనగామ టౌన్ డిసెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య: జనగాం జిల్లా ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా పండుగ హరీష్ ముదిరాజ్ ఎన్నికైన సందరరేగా ఆయనను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ , రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తమ తమ నివాసాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధనకు, గ్రామీణ ప్రజాస్వామ్య బలోపేతానికి ఉప సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని పండుగ హరీష్ ముదిరాజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పండుగ బాలు ముదిరాజ్, నీల గట్టయ్య, నీల రాజు, గోరట్ల గిరి, ఉత్తెపు సతీష్, రాజేందర్, బాలయ్య, మోడీ, రాందేవ్ యాదవ్ తదితరులు, పలువురు బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మరి మిట్ట సర్పంచ్






గూడూరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మండలం మరిమిట్ట గ్రామపంచాయతీ పరిధిలోని ధనసరి ఎల్లమ్మ కొన్ని రోజుల క్రితం మృతి చెందగా మరి మిట్ట సర్పంచ్ బానోత్ పున్నం చందర్ మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని రహదారి ఇరు ప్రక్కల ఉన్న చెట్లను డోజర్ సహాయంతో తొలగించారు ఈ కార్యక్రమంలో తాటి సునీల్, ఎర్రయ్య,మాజీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి కరీం పాషా, చెన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ





దంతాలపల్లి,డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో సోమవారం పశు వైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నటల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జీవాల పెంపకం దారులు ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్,సిబ్బంది మధుకుమార్, రాజేందర్,నాయకులు ఉడుగుల లింగయ్య,ఐలయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత



గూడూరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బారాస ఉద్యమకారులు మంగీలాల్ తల్లి సోమవారం రోజున మృతిచెందగా బారసా జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత మృతురాలు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు, ఈ కార్యక్రమానికి బారాస మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణా రెడ్డి సర్పంచ్ శిరీష నరేష్ ఉపసర్పంచ్ రమేష్ మూడు మోహన్ నాయక్ బోడ లక్ష్మణ్ నాయక్ పొన్నాల యుగంధర్ భిక్ష సత్యం మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# నెల్లుట్ల సర్పంచ్‌ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



లింగాలఘణపురం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో ఎన్నికైన నర్సింగ రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ లింగాలఘనపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లుట్ల గ్రామ పంచాయతీ వద్ద ఆత్మీయంగా శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. మాదిగ జాతి బిడ్డ, సామాజిక స్పృహ, రాజకీయ నిపుణత కల్గిన సీనియర్ నాయకులు, ఉద్యమాన్ని అభిమానించి గౌరవించడమే కాదు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి క్రియాశీలకమైన తోడ్పాటు అందించిన ఆప్తులు నేడు సర్పంచ్ గా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరుపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడం జరిగింది. గ్రామ ప్రథమ పౌరులుగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామంలో తమ పాలన కొనసాగించాలని, గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అణగారిన పేద వర్గాల ప్రజలకు అందించాలని, ప్రజల మనసు గెలుచుకునేలా అత్యుత్తమమైన పేరును సంపాదించుకోవాలని ఆకాంక్షిస్తూ స్వీట్ పెట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గద్దం సోమరాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ, గండి కరుణాకర్ మాదిగ, మండల కార్యదర్శులు గద్దం నాగరాజు మాదిగ, జిల్లా నాయకులు అంతగల్ల మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టీజీజెఏల్ ఏ475 ఏఎస్ఎస్ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి హరగోపాల్ నియామకం



జనగామ టౌన్ డిసెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య : జనగామ టౌన్ ఆత్మీయ టీజీజెఏల్475 రాష్ట్ర ఎగ్జిక్యూటివ్, రాష్ట్ర కౌన్సిలర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, జిల్లా కమిటీ సభ్యులకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు అడ్వాన్స్ న్యూ ఇయర్ 2026 శుభాకాంక్షలు తో మన సంఘ సీనియర్ నాయకులు ప్రస్తుతం ములుగు జిల్లా కార్యదర్శి నిక్కచ్చి మనిషి సమస్యలపై తారతమ్యాలు భేదాలు లేకుండా నిలదీసే మనిషి సంక్షోభంలో అండగా నిలబడే వ్యక్తి మన సమస్యల పరిష్కారం గురించి ఎవరికి బెదరని వ్యక్తిత్వంతో మన సంఘంలో కొనసాగుతున్న శ్రీ హరి గోపాల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడానికి గతంలోనే ఆన్లైన్ మీటింగ్లో ఏకగ్రీవ ఆమోదం తెలియజేయడం జరిగిందిఈ సందరరేగా ఈరోజు నుంచి టీజీజెఏల్ ఏ 475 రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ తన యొక్క శక్తి యుక్తులను మన సంఘ అభివృద్ధికి సమస్యలు పరిష్కారానికి మరింత కృషి చేస్తారని తెలియజేస్తూ, వారికి మన రాష్ట్ర కమిటీ నుంచి అభినందనలు తెలియజేస్తున్నాం. టీజీజెఏల్ఏ475రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదంతో డాక్టర్ వస్కుల శ్రీనివాస్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ స్టేట్ జనరల్ సెక్రటరీ.

## నూతనంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బాల్య మిత్రులు



దేవరుప్పుల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరుప్పుల గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి దేవరుప్పుల గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌ను తన తోటి ఎస్ఎస్సి 1997-98 బ్యాచ్ మిత్రులు ఆదివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన బాల్య మిత్రులు మఱ్రిపల్లి వెంకటేశ్వర్లు, తుడిమిల్ల మహేంద్ర చారి, కొంగ సతీష్ కుమార్, కల్లూరి శేఖర్, ఈదునూరి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల రవి, కలకుంట్ల యాకన్న, మహ్మద్ షబ్బీర్, మొలుగూరి రవీందర్, సుంకరబోయిన యాదగిరి, మహ్మద్ యాకుబీ, సునీత, అరుణ, చంద్రకళ, మాసంపల్లి మహేందర్,తోడేటి ఆంజనేయులు, నడిదే శ్రీను, దోర్నాల, ఉపేందర్, బొద్దుల సమ్మయ్య మిగతా మిత్రులు కూడా ఉన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మాజీ సొసైటీ చైర్మన్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 29.మండల కేంద్రంలో తాపి మేస్త్రీ కాకి బిక్షం,రాంమూర్తి,తల్లి రామనర్సమ్మ సోమవారం మృతి చెందారు. మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ పరిధిలోని పిల్లి సతీష్ ఆనారోగ్యంతో మృతి చెందారు.వీరి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబాలను బయ్యారం మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మృతులకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సింహపురం గ్రామంలో మృతుడు పిల్లి సతీష్ అంతిమ యాత్ర,దహన సంస్కారాలలో పాల్గొని, మృతుని పాడెపట్టి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### - తిరుమల సుధాకర్ రెడ్డి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 29.గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్టబద్ధ హక్కును రద్దు చేసే కుట్రలో భాగమే కేంద్ర ప్రభుత్వం సిబిజి రామ్ జీ చట్టాన్ని తీసుకువస్తుందని,తక్షణమే ఈ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అదే పేరుతో కొనసాగించాలని లేకపోతే దారిద్రరేఖకు దిగువనున్న పేదలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు.గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పేదలు ఉపాధి పొందుతూ జీవన భృతి కలిగి ఉంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వంద రోజులు పని దినాలు గ్యారెంటీ కలిగిన చట్టాన్ని 200 రోజులకు పెంచి దినసరి కూలీ పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో ఉన్న చట్టాన్ని రద్దు పరుస్తూ విబిజి రామ్ జి పేరుతో అనేక షరతులతో కూడిన కొత్త చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని సుధాకర్ రెడ్డి విమర్శించారు.

## శామీర్ పేట్ గ్రామ సర్పంచ్‌కి జనగామ జేఏసీ సన్మానం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్ : జనగామ జిల్లా శామీర్ పేట్ గ్రామ సర్పంచ్ గా నూతనగా గెలుపొందిన సర్పంచ్ వనితా మహేందర్ కి జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు శామీర్ పేట్ గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, ప్రదాన కార్యదర్శి తుంగ కౌశిక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ దంపతులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేందర్, ప్రథమ్ స్వఛరేద సంస్థ ప్రతినిధి మాధవీలత , పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులను కలిసిన సర్పంచ్

### - వాల్య తండా సర్పంచ్ గూగులోతు చంద్రావతి - మురళీ నాయక్







దంతాలపల్లి,డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాభివృద్ధి కోసం మండల స్థాయి అధికారులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసినట్టు వాల్య తండా గ్రామ సర్పంచ్ గూగులోతు చంద్రావతి - మురళీ నాయక్ తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎస్సై పిల్లల రాజు, ఎంపీడీఓ విజయలను గ్రామ అభివృద్ధి కోసం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసినట్లు, గ్రామంలో మమ్మల్ని గెలిపించిన ఓటర్లకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అని, గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పరిచేందుకు మా వంతు క షి చేస్తామని అన్నారు.

# అదనపు కమిషన్లకు పాల్పడుతున్న అధికారులు



అత్మకూరు డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం హౌజుబుజుర్గ్ గ్రామంలో కమిషన్ల కోసం కక్కుర్తి పడి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం అర్థాంతరంగా నిలిపివేశారు. హనుమకొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ కో ఆర్డినేటర్ మైదం రవి విలేకర్ల సమావేశంలో మాట్లాడతూ గత ప్రభుత్వం లో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సంవత్సర కాలం అయినా సంబంధిత అధికారులు గుత్తేదారుకు నిధులు మంజూరు చేయడానికి అడ్డంకులు సృష్టించడం వల్ల గుత్తేదారు పంచాయతీ భవన నిర్మాణ పని నిలిపి వేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఇట్టి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ కోఆర్డినేటర్ మైదం రవి తోపాటు జిల్లా నాయకులు షేక్ సలీం పాషా పాల్గొన్నారు.

# గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

## - జనగామ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. పింకేష్ కుమార్ ఐఏఎస్





జనగామ జిల్లా సూర్య డిసెంబర్ 29 మేజర్ న్యూస్ ): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2025-26 విద్య సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం, అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిపోయిన ఖాళీలలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది దానికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జనగామ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. పింకేష్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్సీ గురుకులంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ (బాలురు), జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు), మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు మీ యొక్క దరఖాస్తుని https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలి. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు రుసుము: రూ.100 దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ: 21.01.2026 అన్ని పరీక్షలకు పరీక్ష నిర్వహణ తేదీ: 22.02.2026 దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి: 1.కులము సర్టిఫికేటు నెంబరు 2.ఆదాయము సర్టిఫికేటు నెంబరు 3.ఆధార్ కార్డు నెంబరు 4.బర్త్ సర్టిఫికేట్ 5.విద్యార్థి ఫోటో ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటనకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను జనగామ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. పింకేష్ కుమార్ ఐఏఎస్ ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్ని సీట్లు భర్తీ అయ్యేలా ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకునే విధంగా గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి.బెన్ షాలోమ్, డీఎస్ఈ డివో డా.విక్రమ్, అసిస్టెంట్ బిసిడిఓ రవీందర్, బీసీ డిసిఓ ఎ.శ్రీనివాస్, జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల డిసిఓ పి. శ్రీనివాసరావు, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్ట్ టీచర్ వేణుమాధవ్, జూనియర్ అసిస్టెంట్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిసి కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్ : ఉపాధ్యాయిని, కవయిత్రి, నటి కొట్టె శ్రీలత, శ్రీనివాస్ దంపతుల కూతురు యసీక్రశ్రీ మొదటి జన్మదిన వేడుకలు సోమవారం జనగామ వై ఎస్ ఎస్ ఆర్ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి, శ్రీనివాస్ తో పాటు చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, కవులు కళాకారుల ఐక్య వేదిక జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, అభినందన సోషల్ కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహాచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, గొలుసుల నర్సయ్య, కవయిత్రి డా.మాదంశెట్టి వరూధిని, డిఆపి శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ



జనగామ టౌన్ డిసెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కన్వీనర్ గుంటపల్లి కార్తీక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యొక్క తెలంగాణ ప్రాంత రాష్ట్ర మహాసభలు జనవరి 3, 4, 5 శంషాబాద్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర మహాసభల్లో విద్యార్థుల సమస్యల మీద మరియు రాష్ట్ర స్థితిగతుల మీద తీర్మానాలు ప్రవేశపెట్టి విద్యార్థి నాయకులు ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది. ఈ యొక్క రాష్ట్ర మహాసభలను రాష్ట్రనలుమూలాల నుంచి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం యొక్క కార్యక్రమంలో సాయి,ఏబీవీపీ నగర కార్యదర్శి సాయి, ఏబీవీపీ జిల్లా నాయకులు మహేందర్, కనక రాజు తదితరులు, పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం

## - సర్పంచ్ మాచర్ల కుమారస్వామి



భీమదేవరపల్లి, డిసెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య):గ్రామంలో పరిశుభ్రతను కాపాడడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి కీలకమని, వారి సేవలు వెలకట్టలేనివని భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి పరిశుభ్రతే మూలాధారమని అన్నారు. రోజూ ఉదయం నుంచే గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమన్నారు. వారి నిబద్ధత వల్లే గ్రామం పరిశుభ్రంగా ఉంటోందని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదయ్య, శ్రీనివాస్ రెడ్డి, లలిత పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ వేడుకలు

## - ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్




కురవి డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కురవి మండల కేంద్రంబస్టాండ్ సెంటర్లో ఎస్ ఎఫ్ ఐ కురవి మండల కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ మాట్లాడారు.విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ ఎఫ్ ఐ అని ఆయన అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, "అధ్యయనం -పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మంది సభ్యులతో నిర్మాణమై నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిరవించిందని అన్నారు .దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు.. దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన , చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని ఆయన మండిపడ్డారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కూడా ఒక తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకులు చందు, గణేష్, రమ్య, వంశీ, నాని, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు..

# తహసిల్దార్‌ని ఎంపీడీవోని కలిసిన రామన్నగూడెం సర్పంచ్ శ్రీను





నెల్లికుదురు డిసెంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం నూతన సర్పంచ్ బండిశ్రీనివాస్ సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సిహెచ్ నరేష్,ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవోసింగారపుకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిశాలువా కప్పి, పుష్పగుచ్ఛంఅందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూగ్రామ అభివ ృద్ధి పనులలోమీకు సహకారంగాఉంటామని,మాగ్రామ సమస్యలు ఏమైనా ఉంటేనా దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందిస్తామని అన్నారు. ఎంపీడీవోనుకలిసిన వారిలోమాజీ కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోసం పాశంరమేష్, మాజీ డైరెక్టర్ పాశంఅశోక్, మాజీవార్డు మెంబర్ దొమ్మాటిమధుసూదనాచారి,టిఆర్ఎస్ నాయకులు కనకం వీరయ్య, కొరివిశెట్టి దేవయ్య, రామకృష్ణ ఉన్నారు.

# ఉత్తమ మేకప్ ఆర్టిస్టుగా రాంపల్లి మౌనిక

## - జనగామ యువతుల ప్రతిభకు నిదర్శనం




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్): దర్శకుడు సతీష్ అడ్డాల గారి ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన మిస్ ఆంధ్రప్రదేశ్ అందాల పోటీలో జనగామ జిల్లా యువతులు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన రాంపల్లి మౌనిక, మోనికాస్ మేకోవర్స్ స్టూడియో నిర్వాహకురాలిగా తన ప్రొఫెషనల్ నైపుణ్యాన్ని చాటుతూ, మొత్తం 75 మంది మేకప్ ఆర్టిస్టులు పాల్గొన్న "బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్" విభాగంలో ప్రతిభ కనబర్చి ఫస్ట్ రన్నర్‌అప్‌గా నిలిచి ప్రశంసలు అందుకున్నారు.మౌనిక ఆమె క ృషి, అంకితభావం ఈ విజయానికి నిదర్శనంగా నిలిచాయి.అదే మౌనిక మేకోవర్స్ స్టూడియో ద్వారా శిక్షణ, మేకప్ సహకారం పొందిన జనగామ జిల్లా యువ మోడల్ పవని పగిడిపెల్లి, ఆంధ్రప్రదేశ్ అందాల పోటీలలో పాల్గొని తన అందం, అభినయం, వేదికపై ప్రదర్శనతో ఆకట్టుకుని "ట్రెడిషనల్ ఐకాన్" అనే సబ్‌టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. మౌనిక మేకోవర్స్ ద్వారా లభించిన ప్రొఫెషనల్ మార్గదర్శకత్వమే పవని ఈ స్థాయికి ఎదగడానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. జనగామ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వేదికపై ఈ విజయాలు సాధించడం గర్వకారణమని పలువురు అభినందించారు.

# కేజీబీవీ హాస్టల్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన సర్పంచ్

## - పోరెడ్డి సంతోషి మల్లారెడ్డి





లింగాలఘణపురం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) :లింగాలఘణపురం మండలం బండ్లగూడెం గ్రామ కేజీబీవి హాస్టల్ లో సేంద్రీయ కూరగాయల వ్యవసాయ క్షేత్రన్ని పరిశీలించిన బండ్లగూడెం గ్రామ సర్పంచ్ పోరెడ్డి సంతోషి మల్లారెడ్డి వారితో పాటు గ్రామ ఉప సర్పంచ్ గట్టగళ్ళ నవీన్,వార్డ్ మెంబర్ చల్ల భూపాల్ రెడ్డి, హాస్టల్ ప్రిన్సిపల్ అన్నపూర్ణ,గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోషి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు ఓట్ల సమయానికే పరిమితం

## - డాక్టర్ బండ ప్రకాష్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్): ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ-డీ నుండి బీసీ బిఏ కి మార్చాలని బీసీ కమిషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ ని కోరడం జరిగింది. ఈ సందరరేగా డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీ బీసీ-డీ నుండి బీసీ-ఏ కీ మారుస్తామని మాయమాటలు చెప్పి ఓట్ల కే పరిమితం చేసింది. ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావొస్తుంది, ఇంక ఎటువంటి ఆమోదం లేనందున మరొక సారి బీసీ కమిషన్ ముందుకు తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహా సభ అధ్యక్షురాలు, పెంబర్తి సర్పంచ్ చిన్నబోయిన రేఖ-రాజు, అధ్యక్షుడు నీల గట్టయ్య, నీల రాజు మరియు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కొమురవెల్లి మాజీ చైర్మన్

## - సేవెల్లి సంపత్



లింగాలఘణపురం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : ఎర్రవల్లిలోని నివాసంలో భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం మరియు కొమురవెల్లి ప్రాంత అభివ ృద్ధిపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొమురవెల్లి ఆలయానికి కేసీఆర్ గారు చేసిన అభివ ృద్ధిని ఈ సందరరేగా గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి నిరంతరం క ృషి చేస్తానని మాజీ చైర్మన్ తెలిపారు.

# గ్రామ వికాసమే ధ్యేయం నూతన పాలకవర్గానికి ఘన సన్మానం





లింగాలఘణపురం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కుందారం నూతన సర్పంచ్ కుక్కట్ల రాజు, ఉప సర్పంచ్ పాలమకుల రవి లను మరియు వార్డు సభ్యులను ఈరోజు కుందారం గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెలిచిన అభ్యర్థులకు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. సీనియర్ నాయకులు వంగ నాగరాజు మట్లాడుతూ : ప్రజాస్వామ్యంలో ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా నూతన సర్పంచ్‌లు పని చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికలు ముగిసిన వెంటనే రాజకీయ రంగులు పక్కన పెట్టి, వార్డు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలోని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసేలా తాము క ృషి చేస్తామని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనని పేర్కొన్నారు. వార్డు సభ్యుల పాత్ర: వార్డు సభ్యులు తమ వార్డులలోని చిన్న చిన్న సమస్యలను గుర్తించి, గ్రామ సభల ద్వారా వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు.. బైరు శ్రీకాంత్ గౌడ్, ఉమేష్, రంజిత్, యాకన్న, తిరుమలేష్, సోమలక్మి , సంధ్య,మల్లమ్మ, గార్లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు వంగ నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు స్వీట్స్ పంపిణీ చేసిన ఎంపీ చామల్ల





బచ్చన్నపేట డిసెంబర్29 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులందరికీ భువనగిరి ఎంపీ చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి చిరు కానుకగా అన్ని గ్రామాల సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ద్వారా స్వీట్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఇజ్జగిరి రాములు,బెజడి సిద్ధులు,ఆల్వాల నరసింగరావు, జేరిపోతుల రాజు, బసిరెడ్డిపల్లి సర్పంచ్ మల్లయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**- డిసెంబర్ 31న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్**

**- ఎస్సై పిల్లల రాజు**



దంతాలపల్లి, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):డిసెంబర్ 31 వేడుకలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై పిల్లల రాజు సూచించారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా,ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా నడుచుకోవాలన్నారు. మద్యం దుకాణాలు, వైన్ షాప్స్, బార్స్, రెస్టారెంట్స్ ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలన్నారు. 31న స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారిని అదుపులోకి తీసుకుని జరిమాన, వాహనం సీజ్ చేయడం, లైసెన్స్ రద్దు చేయడం, బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. మల్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ, ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఆర్కెస్ట్రా, డిజేలు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నల్లకుంట తండా గ్రామంలో తొలిసారిగా గ్రామ సభ



దేవరుప్పుల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నల్లకుంట తండ గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు తొలిసారిగా సోమవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామాభివ ృద్ధి ఎజెండాపై చర్చించి సీసీ రోడ్ల పరిశుభ్రత, తండ పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర?యించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భానోత్ మహేందర్ నాయక్ ఉపసర్పంచ్ భానోత్ భాస్కర్ నాయక్ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు బానోతు లలిత రవి జ్యోతి సురేందర్ బానోతు రాజు సుందర్ జాటోతు నరసింహా గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ నూతన కమిటీ ఎన్నిక

**- జాతరను విజయవంతం చేయాలి**

**- దేవస్థాన కమిటీ శాశ్వత చైర్మన్ కేసిరెడ్డి సురేందర్ రెడ్డి**

తరిగొప్పుల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలో బోత్తల పర్రె, బొంత గట్టు నాగారం గ్రామ శివారులో వేలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీని ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు కేసిరెడ్డి సురేందర్ రెడ్డి మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు కమిటీ చైర్మన్ గా ఎదునూరి చంద్రయ్య వైస్ చైర్మన్ గా బానోత్ సోమ్లా నాయక్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మాట్లాడుతూ దేవస్థాన అభివ ృద్ధికి ప్రతి ఒక్కరీ సహకారంతో ముందుకు వెళ్తామని వారు తెలిపారు 14 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు ఇరుమల్ల రవికుమార్ సభాబాత్ హంక్ బైరీ శ్రీనివాస్ వాంకుడోత్ కుమార్ జాటోత్ వెంకన్న నునావత్ రాజు ఆసరి రజినీకాంత్ భూక్య లక్ష్మీపతి చల్ల రాకేష్ వెంకన్న కర్ణకాంతి యాదగిరి సభావత్ దసురు ఎండబట్ల సతీష్ భూపతి తిరుపతి డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు సర్పంచులు కుర్రె మల్లయ్య భూక్య రవి సభావాట్ అల్పతి కొమురయ్య

## విశ్వాసానికి నాంది తిరుకుటుంబ గుడి పండుగ

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





దేవరుప్పుల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): క్రిస్మస్ పండగను పురస్కరించుకొని సోమవారం దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ చర్చి క్రైస్తవుల ఆధ్వర్యంలో నిర్వహించిన తిరుకుటుంబ చర్చి గుడి పండుగ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఏసుక్రీస్తు ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి విశ్వాసానికి నాంది తిరుకుటుంబ గుడి పండుగ అని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో యెహోవాను ప్రార్థించి ఆయన క ృపను ఎల్లవేళలా పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్ సర్పంచ్ చింత రవి మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ యువజన నాయకులు వంగ అర్జున్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు క్రైస్తవ మత గురువులు క్రైస్తవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేయడం తగదు

## - ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నల్లబెల్లి డిసెంబరు 29 సూర్య మేజర్ న్యూసయూరియా పై రైతులకు ఇచ్చే సబ్సిడీ ఎత్తివేసేందుకు స్లాట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ విధానానికి స్వస్తి పలకకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు.సోమవారంనల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐ(యు) మండల ముఖ్య కార్యకర్త సమావేశం దామ సాంబయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దరపు రమేష్ హాజరై మాట్లాడారు . రైతులకు ఎరువులు సకాలంలో అందక ఈ ఏడాది అష్ట కష్టాలు పడ్డాడని , ఇది చాలదన్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారని మండిపడ్డారు . ఈ విధానంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారని అన్నారు . పట్టా ఉన్న భూములకే యూరియా సరఫరా చేస్తామని షరతులు విధించడం సరికాదన్నారు. ఈ విధానంతో వ్యవసాయరంగాన్ని మరింత నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు .గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి రాక పంటల దిగుబడి తగ్గిపోయి యావత్ రైతాంగం తీవ్ర నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు , పురుగుమందులు సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు రైతులకు షరతులు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం హేయమైన చర్య అన్నారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడితే పతనం తప్పదు అన్నారు .ఈసమావేశంలో ఎంసిపిఐ%ళి%యు%ఠి% రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న , కుసుంబ బాబూరావు , డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు .

# బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



లింగాలఘణపురం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : మాణిక్యపురం గ్రామంలో గోదా ఐలయ్య అకాల మరణం చెందడం వల్ల వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ చౌదరిపల్లి విజయభాస్కర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు అందరం వారి కుటుంబానికి అండగా ఉంటామని 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది.

# బాధిత కుటుంబానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో పిట్టల కట్టమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ఆదర్శనగర్ కాలనీవాసులు దశదినకర్మల ఖర్చుల నిమిత్తం 15,000 ఆర్థిక సాయం అందించి దాత ృత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇల్లసూరయ్య, మాచర్ల ఎల్ల గౌడ్, గొడిశాల సురేందర్, సంకటి చంద్రమౌళి, మేకల అరుణ్,అరె మహేందర్, ఎర్ర రవీందర్, కోరె రవి, అల్లాడి భారతి, ఆరె మల్లయ్య, ముత్యం నర్సయ్య,రాజు తో పాటు కాలిని వాసులు పాల్గొన్నారు

# ఇల్లు దగ్ధం

## - అగ్నికి ఆహుతైన 60 వేల నగదు



కురవి,డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం చీమ్లా తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబయిభూక్య మంజుల, ఆమె భర్త భూక్య సాయి వారి ఇద్దరు కుమారులు నివసిస్తున్న గుడిసె ఆదివారం రాత్రి సమయంలో అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, మంచాలు, దుప్పట్లు, రోజువారీగా కూలీ పనిచేసి పోగుచేసుకున్న రూ. 60 వేలు నగదు, అగ్నికి ఆహుతై పోయాయి .ఆశ్రయం కోల్పోయిన కుటుంబం వీధిన పడటంతో దిక్కుతోచని స్థితిలో రోదిస్తోంది.ఈ సందరరేగా బాదితులు తమను ఆదుకోవాలంటూ కన్నీరు మున్నీరయ్యారు .విషాద ఘటనను చూసి కరిగిన కలం బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.ఈ విషాదఘటనను చూసి కలం హ ృదయం కరిగి పోయింది.వార్త సేకరణకు అక్కడికి వెళ్లిన తీయుడబ్ల్యూజె (ఐజెయు) దాడుల నియంత్రణ కమిటీ కో-కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ బేతమళ్ళ సహాదేవ్ ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. మానవత్వంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన సహకారంతో ప్రేరణ పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాగ్యానాయక్ కూడా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. రోడ్డున పడిన గిరిజన కుటుంబానికి అండగా నిలిచిన జర్నలిస్ట్ బేతమళ్ళ సహాదేవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాగ్యానాయక్‌ల మానవీయ స్పందనపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజలు, పెద్దలు, యువకులు, స్వఛరేద సంస్థలు ముందుకు వచ్చి మరింత సహాయం అందించాలని కోరుతున్నారు.ధాతలు బాధితులు భూక్య సాయి ఫోన్ పే నెంబర్: 9392363848 కు మానవతాద ృక్పథం తో వ్యవహారించి ఆదుకోవాలని వేడుకున్నారు.

# నట్టల నివారణతో జీవాలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

## - కోలుకొండ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ గౌడ్



దేవరుప్పుల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నట్టల మందులు అందజేయడం జరుగుతుంది. అందులో భాగంగా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందులు డా వెంకటేశ్వర్లు స్వప్న గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ గౌడ్ చేతుల మీదుగా నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా నట్టల నివారణ మందుతో మూగజీవుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది. నట్టల నివారణ మందులు మూగ జీవులు గొర్రెలు మేకలు నులిపురుగులు వంటి జీవరాశులకు నట్టల మందులు చాలా అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. వివిధ రకాల నట్టల మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ యాదవ సంఘం సొసైటీ అధ్యక్షులు నాయిని యాదగిరి, ఉపాధ్యక్షులు భూమండ్ల కుమారస్వామి, గ్రామ వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాము మోహన్, బోనగిరి యాకస్వామి, మహమ్మద్ ఖాసిం, మాచర్ల బాబు, వాసర్ల మల్లయ్య,చింత నరేష్, నలుగురి పరుశరాములు, వట్టిపల్లి నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ మెంబర్ ను సన్మానిస్తున్న గ్రామీణ వైద్యుల బృందం

## - గ్రామాల అభివృద్ధి వైపు సర్పంచులు అడుగులు వేయాలి

## - గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నల్లబెల్లి డిసెంబర్ 29 సూర్య న్యూస్ : ఇటీవల నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు గ్రామాల అభివృద్ధి అడుగులు వేయాలని గ్రామీణ వైద్యుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేంద్రుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలో రంగాపూర్ వార్డ్ మెంబర్ గా కుసుంబ విశ్వ తేజ తండ్రి రఘుపతి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరు చక్రపాణి అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు రాజకీయంగా సామాజికంగా రాణిస్తున్నారని అదేవిధంగా అన్నివేళలా సేవలందిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుడు కుసుంబ రఘుపతి గారి కుమార్తె విశ్వ తేజ ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో వార్డ్ మెంబర్ గా గెలుపొందడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాబోయిన స్వామినాథ్. స్థానిక మండల కోశాధికారి ఎండి సుబానుద్దిన్ మండలంలోని అన్ని గ్రామాల గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు..